# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09    సంచిక : 26    పేజీలు : 08,  వెల రూ. 5రూ/    శనివారం- 19 - జూలై- 2025


## గోదావరిపై మీ కార్యాచరణ ఏంటి?



## భారీ వర్షం నేపథ్యంలో నగరవాసులకు హైడ్రా హెచ్చరిక

హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది.

జూబ్లీహిల్స్, మణికొండ, మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లో భారీ వర్షం కురుస్తోంది.

ఆయా ప్రాంతాల్లో జన జీవనం పూర్తిగా స్తంభించింది.



హైదరాబాద్, జులై 18: హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షం కురుస్తోంది. జూబ్లీహిల్స్, ఫిల్మ్ నగర్, మెహదీపట్నం, మణికొండ, టోలిచౌకి, షేక్‌పేట్, గోల్కొండ, అత్తాపూర్, లంగర్‌హౌస్, బంజారాహిల్స్, తార్నాక, ఓయూ, నాచారం, మిగతా..2లో

## పరిష్కరించాలని చూస్తే.. తప్పుపడతారా..

ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని బండి సంజయ్ విరుచుకుపడ్డారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తా బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిపై చర్చిద్దామని..

ఇందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ సిద్ధమా అంటూ సవాల్ విసిరారు.



జనగామ, జులై 18: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవివాదంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో

## కేసీఆర్ శాపగ్రస్తుడు.. 2034 వరకు

# ఈ పాలమూరు బిడ్డే ముఖ్యమంత్రి

- ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ పాలనలోనే ఎక్కువ అన్యాయం జరిగిందన్న రేవంత్ రెడ్డి
- ఎంపీగా గెలిపిస్తే పాలమూరు ప్రాంతానికి ద్రోహం చేశారన్న ముఖ్యమంత్రి
- పదేళ్ల పాలనలో పాలమూరు ప్రాంతానికి ఏమీ చేయలేదని విమర్శ
- కేసీఆర్‌కు మద్దతివ్వడానికి శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలకు సిగ్గుండాలన్న రేవంత్ రెడ్డి




హైదరాబాద్: "మరో పదేళ్లు ఈ పాలమూరు బిడ్డనే ముఖ్యమంత్రిగా ఉంటాడు. తెలంగాణలో ఈరోజు అందరూ బాగుపడుతుంటే ఇక మమ్మల్ని ఎవరు అడుగుతారని కేసీఆర్ దుఃఖపడుతున్నాడు.

## రేవంత్ రెడ్డి కిట్టీ పార్టీ ఆంటీ లాగా

# వ్యవహరిస్తుండు..

- రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి లాగా కాకుండా కిట్టీ పార్టీ ఆంటీ లాగా వ్యవహరిస్తున్నాడని
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.
- ఆధారాలు బయటపెట్టే దమ్ము లేక..
- చీకట్లో చిట్‌చాట్‌ల పేరిట ఈ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.



ఖమ్మం : రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి లాగా కాకుండా కిట్టీ పార్టీ ఆంటీ లాగా వ్యవహరిస్తున్నాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆధారాలు బయటపెట్టే దమ్ము లేక.. చీకట్లో చిట్‌చాట్‌ల పేరిట ఈ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఖమ్మం జిల్లాలో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. సోషల్ మీడియా రూమర్స్ అడిక్షన్స్ కూడా రేవంత్ రెడ్డికి పట్టుకున్నాయి. ఓ పిచ్చోడిలా మాట్లాడుతున్నాడు. జూబ్లీహిల్స్ ప్రాంతంలో డబ్బున్న మహిళలు మిగతా..2లో

## జగన్‌పై మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర విమర్శలు



- తమిళనాడులో పార్టీలు రాజకీయంగా విభేదించినా..
- రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.
- ఇక్కడ మాత్రం స్వార్థ పూరిత ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరమని..

విశాఖపట్నం, జులై 18: తమిళనాడులో పార్టీలు రాజకీయంగా విభేదించినా.. మిగతా..2లో

## రెండ్రోజుల్లో అమరావతి

# గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్

- అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్
- ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు
- గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగిందని వెల్లడి
- గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలని పిలుపు




అమరావతి : హైడ్రోజన్ వ్యాలీగా ఆంధ్రప్రదేశ్ ను తయారు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గ్రీన్ హైడ్రోజన్ పై పరిశోధనలు చేయాలని, ఆ రంగంలో పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. అందుకు తగిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని సీఎం స్పష్టం చేశారు. శుక్రవారం నాడు అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో నిర్వహించిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్ లో ముఖ్యఅతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు ప్రసంగించారు. రాష్ట్రాన్ని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా నూ తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి అన్నారు. రెండు రోజుల సదస్సు అనంతరం అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్ ను ప్రకటిస్తామని, ఏడాది తర్వాత డిక్లరేషన్ అమలుపై సమీక్షిస్తామని సీఎం వెల్లడించారు. గ్రీన్ హైడ్రోజన్ ను తక్కువ వ్యయంతోనే

## మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి వేళాయె



- ఆర్టీసీలో మహిళల ఉచిత ప్రయాణంపై అధికారుల అంచనా
- ప్రస్తుతం ఉన్న బస్సుల సామర్థ్యాన్ని మెరుగుపరచడం, స్పేర్‌గా ఉన్న వాటిని ఫిట్‌గా ఉంచడంపై దృష్టి


అమరావతి: ఆర్టీసీ బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి ఆర్టీసీ అధికారులు సమగ్రంగా అధ్యయనాన్ని చేస్తున్నారు. ఎక్కడికక్కడ జిల్లా పరిధిలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టత ఇచ్చిన నేపథ్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో తిరుగుతున్న బస్సులెన్ని? ఎంతమంది ప్రయాణిస్తున్నారు? మిగతా..2లో

## ఎంపీ మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో

# చుక్కెదురు

## ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్మిస్

- మద్యం కేసులో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించిన సర్వోన్నత న్యాయస్థానం
- లొంగిపోవడానికి సమయమిచ్చేందుకు కూడా సుప్రీంకోర్టు విముఖత




ఢిల్లీ: మద్యం కుంభకోణం కేసులో (ఏ4) నిందితుడు, వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. మద్యం కేసులో ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. అరెస్టు చేయకుండా ఛార్జిషీట్ ఎలా దాఖలు చేశారని జస్టిస్ మహదేవన్, జస్టిస్ పార్థివాలాల ధర్మాసనం సిట్ తరఫు న్యాయవాదిని

## ఆర్జీ కార్ హత్యాచార నిందితులను టీఎంసీ కాపాడే ప్రయత్నం

## మమతపై మోదీ విమర్శలు




- 5వేల 4వందల కోట్ల వ్యయంతో కూడిన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

ఢిల్లీ : అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలన్న భారత్ సంకల్పం గురించి ఇప్పుడు ప్రపంచమంతా చర్చ జరుగుతోందని

## ఇంటర్నెట్ స్పీడ్ రికార్డును

# బద్దలు కొట్టిన జపాన్




ఇంటర్నెట్ వేగంలో జపాన్ ప్రపంచ రికార్డులను తిరగరాసింది. ఈ మేరకు జపాన్ ఇంటర్నెట్ సెకనుకు 1.02 పెటాబిట్‌ల వేగాన్ని చేరుకుందని (జపాన్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ) పేర్కొంది. ఈ వేగం ఎంత ఎక్కువంటే

ఇంటర్నెట్ వేగంలో జపాన్ ప్రపంచ రికార్డులను తిరగరాసింది.

జపాన్ ఒక ప్రకటనలో "ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను ఉపయోగించి ఒక సెకనులో కిలోమీటరుకు ప్రసారం చేసిన మొత్తం డేటా 1.86 ఎక్సాబిట్‌లకు చేరుకుంది.

## భారీ వర్షం నేపథ్యంలో

# నగరవాసులకు హైడ్రా హెచ్చరిక

మల్లాపూర్, హబ్సిగూడ, కూకట్‌పల్లి, కేపీహెచ్బీ , నిజాంపేట్, మియాపూర్, మూసాపేట్ సహా బాలానగర్, సనత్‌నగర్, ఎర్రగడ్డలో భారీ వర్షం కురుస్తోంది. అలాగే మాదాపూర్, హైటెక్ సిటీ, కొండాపూర్, శేరిలింగంపల్లి, హకీంపేట్, కంటోన్మెంట్, ఖైరతాబాద్‌లోనూ భారీగా వర్షం పడుతోంది. ఆయా ప్రాంతాల్లో జనం అవస్థలు పడుతున్నారు. మరోవైపు వాహనదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోగా.. పలువురు మెట్రో పిల్లర్ల కింద తలదాచుకున్నారు. కాగా, వర్షం నేపథ్యంలో అధికారులను జీహెచ్‌ఎంసీ అప్రమత్తం చేసింది. వర్షం తగ్గేంత వరకూ ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సూచనలు చేసింది. ఇలా ఉండగా, తెలంగాణలో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. రేపు (శనివారం) వరకూ తెలంగాణవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు కురవనున్నట్లు వెల్లడించింది. హైదరాబాద్, జయశంకర్ భూపాలపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి, ములుగు, కరీంనగర్, మహబూబ్ నగర్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, నాగర్ కర్నూల్, పెద్దపల్లి, రంగారెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. ఆయా జిల్లాల్లో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## జగన్‌పై మంత్రి కొలుసు

# పార్థసారథి తీవ్ర విమర్శలు

రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిసి పని చేస్తాయని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఇక్కడ మాత్రం స్వార్థ పూరిత ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరమని ఆయన వ్యాఖ్యానించారు. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం, పోలవరం, నీటిపారుదల ప్రాజెక్టుల అంశంలో తప్పిదాలపై ప్రజల దృష్టి మరల్చడానికి వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి విషం చిమ్ముతున్నారని విమర్శించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం మీద విమర్శలు చేస్తూ.. అబద్దాలే పునాదిగా చేసుకొని పబ్బం గడుపుకునేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మంత్రి పార్థసారథి అన్నారు. కేవలం రాజకీయలబ్ధి కోసమే ఇదంతా చేస్తున్నారని ఆయన విమర్శించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 70 శాతం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసినా.. గత జగన్ సర్కారు ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయిందని ఎద్దేవా చేశారు. జగన్.. ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాడు.. దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు.. అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి.. ఆ ప్రయోజనాలు రైతన్నలు పొందేలా చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. వైఎస్ జగన్ బాధ్యత గల రాజకీయ నాయకుడిగా పనిచేయాలని ఆయన హితవు పలికారు. రప్పా.. రప్పా నరికేస్తాం. పొడి చేస్తాం అంటున్నారు.. పోలీసులు సక్రమంగా పనిచేయకూడదని, విద్వేష పూరిత ప్రసంగాలు చేస్తున్నారు, పోలీసులుపై కించపరిచేలా మాట్లాడుతున్నారని మంత్రి విమర్శించారు. జగన్.. మీడియాను టిష్యూ పేపర్తో పోల్చారంటే.. మీడియాపై ఆయనకి ఎలాంటి గౌరవం ఉందో చూడండని మంత్రి అన్నారు. జగన్ కి ఏ వ్యవస్థ మీద గౌరవం లేదు.. ఈ రాష్ట్రానికి నిధులు, పెట్టుబడుదారులు ఎవరూ రాకూడదని ఇలా చేస్తున్నారని మంత్రి చెప్పారు. ఈ విద్వేషాల్ని ప్రజలు గమనిస్తున్నారని, కూటమి ప్రభుత్వం వచ్చాక విశాఖలో అభివృద్ధి పరుగులు పెడుతోందని మంత్రి చెప్పుకొచ్చారు.

## రేవంత్ రెడ్డి కిట్టీ పార్టీ

# ఆంటీ లాగా వ్యవహరిస్తుండు..

మధ్యాహ్నం కిట్టి పార్టీలు చేసుకుంటుంటారు. రేవంత్ రెడ్డి కూడా కిట్టి పార్టీ ఆంటీలాగా వ్యవహరిస్తున్నాడు. ఎవడో ఎక్కడో చెప్పింది విని అదే నిజమనుకుని భ్రమించి, మళ్లీ ఓ పది మందిని పోగేసుకుని చిట్ చాట్‌ల పేరిట చిల్లర మాటలు మాట్లాడే నికృష్టుడు రేవంత్ రెడ్డి. దమ్ముంటే మగాడివి అయితే బయటకు వచ్చి ఆధారం బయటపెట్టు. నువ్వే సీఎం, నువ్వే హోం మంత్రి. ఒక దొంగలాగా చీకట్లో కూర్చొని పనికిమాలిన మాటలు మాట్లాడుతూ టైం పాస్ చేయకు అని కేటీఆర్ హెచ్చరించారు. శవాల మీద పేలాలు ఏరుకోవడం ఏందయ్యా..? నాకర్థం కాదు. ఎవడో దుబాయ్‌లో చనిపోతే దాన్ని నాకు అంటగట్టడం ఏంది నీ బొందా..? ఏమన్నా జ్ఞానం ఉందా నీకు అసలు..? రాష్ట్ర ముఖ్యమంత్రివా..? శవాల మీద పేలాలు ఏరుకునే దౌర్భాగ్యుడివా..? దమ్ముంటే ఆధారం బయటపెట్టు.. ఏ టెస్టు చేస్తావో చేయ్. లేదంటే ఈ కిట్టి పార్టీ ఆంటీ లాగా వాళ్ల చెవి కొరికి, వీళ్ల చెవి కొరికి హెడ్ లైన్ మేనేజ్‌మెంట్ చేసి, మీడియానే మేనేజ్ చేసి ఎక్కువ రోజులు బతకలేవు అని కేటీఆర్ సూచించారు. నా మీద ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే గతంలో నేను రేవంత్ రెడ్డి మీద కోర్టుకు పోయాను. కోర్టు ఏం చెప్పిందంటే చెత్త మాట్లాడితే చెప్పు తీసుకొని కొడుతాం అని చెప్పి ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చింది. దాన్ని పట్టుకుని రేవంత్ రెడ్డి స్టే అంటాడు. ఈ మూరు?డికి ఇంజక్షన్ ఆర్డర్, స్టేకు తేడా తెలియదు. నువ్వు ముఖ్యమంత్రివి.. థర్డ్ రేట్ చిల్లరగాడిలా మాట్లాడకు అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ హెచ్చరించారు.

## ఇంటర్నెట్ స్పీడ్ రికార్డును

# బద్దలు కొట్టిన జపాన్

ఒక సెకనులో వేల సార్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. భారతదేశంలోని సగటు ఇంటర్నెట్ స్పీడ్ (సుమారు 63.55 తో పోల్చినట్లయితే, ఇది 16 మిలియన్ రెట్లు వేగంగా ఉంటుంది. ప్రస్తుత డేటా ఆధారంగా ఇది యునైటెడ్ స్టేట్స్‌లోని సగటు ఇంటర్నెట్ వేగం కంటే 35 లక్షల రెట్లు వేగంగా ఉంటుంది. ఈ వేగాన్ని సాధించడానికి పరిశోధకులు ఇప్పటికే ఉన్న ఫైబర్ ఆప్టిక్ టెక్నాలజీని ఉపయోగించారు. జపాన్ ఒక ప్రకటనలో “ఇప్పటికే ఉన్న మౌలిక సదుపాయాలను ఉపయోగించి లాంగ్ డిస్టెన్స్?కు కూడా చాలా వేగవంతమైన ఇంటర్నెట్?ను అందించొచ్చని చూపించడమే మా లక్ష్యం” అని తెలిపింది. ఈ ప్రయోగంలో పరిశోధకులు 19 లూప్స్? ద్వారా సిగ్నల్స్ పంపించారు. వీటిలో ప్రతి ఒక్కటి 86.1 కిలోమీటర్ల లాంగ్? డిస్టెన్స్?లో ఉంది. ఈ ప్రయాణం 21 సార్లు పునరావృతమైంది. మొత్తంగా పరిశోధకులు పంపిన సిగ్నల్స్ 1,808 కిలోమీటర్లు ప్రయాణించి 180 వేర్వేరు డేటా స్ట్రీమ్‌లను ప్రసారం చేశాయి. ఒక సెకనులో కిలోమీటరుకు ప్రసారం చేసిన మొత్తం డేటా 1.86 ఎక్సాబిట్‌లకు చేరుకుంది. ఇదే ఇప్పటివరకు నమోదైన అత్యధిక వాల్యూ. ఫైబర్ కేబుల్‌ను సుమిటోమో ఎలక్ట్రిక్ అభివృద్ధి చేయగా ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌ను నిర్మించింది. ఇక ఇప్పుడు ఈ ఫలితాన్ని సాధించడానికి పరిశోధనా బృందం అధునాతన ట్రాన్స్‌మిటర్లు, రిసీవర్లు, ఇతర పరికరాలను ఉపయోగించింది. టెక్ సైట్ గగాడ్జెట్ నివేదిక ప్రకారం.. ఈ వేగంతో ఒక వ్యక్తి దాదాపు 100 ఉన్న మొత్తం ఇంగ్లీష్ వికీపీడియాను ఒక సెకనులో 10,000 సార్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అంచనా. ఈ ఇంటర్నెట్ స్పీడ్ వినియోగదారులకు హై-రిజల్యూషన్ 8 వీడియో ఫైల్‌లను ఇన్?స్టంట్ డౌన్‌లోడ్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.ప్రపంచవ్యాప్తంగా హై-స్పీడ్ ఇంటర్నెట్ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంలో ఈ పురోగతి సహాయపడుతుంది. ముఖ్యంగా ఇప్పుడు ఎక్కువ మంది వీడియో స్ట్రీమింగ్, క్లౌడ్ స్టోరేజ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి బిగ్-స్కేల్ డేటా అప్లికేషన్‌లను ఉపయోగిస్తున్నారు. అలాంటి వారికి ఇది బాగా ఉపయోగపడుంది. అయితే ఈ టెక్నాలజీ అందుబాటులోకి ఎప్పుడు వస్తుందనే విషయాన్ని ఇంకా ప్రకటించలేదు.

## కేసీఆర్ శాపగ్రస్తుడు.. 2034 వరకు


# ఈ పాలమూరు బిడ్డే ముఖ్యమంత్రి



కానీ కేసీఆర్ శాపగ్రస్తుడు. నీ దుఃఖం పదేళ్ల వరకు అలాగే ఉంటుంది. ఆ దుఃఖం పెరిగి పెద్దదై.. భూతమై నిన్ను కబలిస్తుంది తప్ప నీకు విముక్తి లేదు కేసీఆర్, నీ కళ్ల ముందే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది. ఆ బాధ్యత మేం తీసుకుంటాం” అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలమూరు ప్రజలు కేసీఆర్‌ను అక్కున చేర్చుకొని ఎంపీగా గెలిపిస్తే, ఆయన ఈ ప్రాంతానికి ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ హయాంలోనే ఎక్కువ అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి విమర్శించారు. వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పదేళ్ల హయాంలో పాలమూరు ప్రాంతానికి ఏమీ చేయకుండా, ఇప్పుడు ఈ ప్రాంతాన్ని చూస్తే దుఃఖం వస్తోందని కేసీఆర్ అనడం విడ్డూరమని అన్నారు. కాంగ్రెస్ హయాంలో పాలమూరు పచ్చగా మారుతుంటే కేసీఆర్‌కు దుఃఖం వస్తోందని చురక అంటించారు. పాలమూరు అంటే కేసీఆర్‌కు చిన్నచూపు అని, అయినప్పటికీ ఆయనకు మద్దతిస్తున్న ఈ జిల్లా నేతలు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్ రెడ్డిలకు సిగ్గుండాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తన పదేళ్ల పాలనలో పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలని నిలదీశారు. జిల్లాకు చెందిన వివిధ ప్రాజెక్టులను పక్కన పెట్టారని ఆరోపించారు. కానీ ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కోసం మాత్రం లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేశారని గుర్తు చేశారు. అది కూడా 2019లో కడితే 2023లో కూలిపోయిందని విమర్శించారు. 1994 నుంచి పదేళ్లు తెలుగుదేశం అధికారంలో ఉందని, 2004 నుంచి పదేళ్లు కాంగ్రెస్, 2014 నుంచి 2023 డిసెంబరు వరకు బీఆర్ఎస్ అధికారంలో ఉందని గుర్తు చేశారు. అయితే, 2034 వరకు పాలమూరు బిడ్డ తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉంటాడని కేసీఆర్ గుర్తు పెట్టుకోవాలని అన్నారు. దీనిని కేసీఆర్ తన గుండెల మీద రాసుకోవాలని పేర్కొన్నారు.

# రెండ్రోజుల్లో అమరావతి గ్రీన్ హైడ్రోజన్ డిక్లరేషన్: సీఎం చంద్రబాబు ప్రకటన

మొదటి పేజి తరువాయి



ఉత్పత్తి చేసేలా కొత్త సాంకేతికను అభివృద్ధి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈమేరకు యూనివర్సిటీలు, పరిశోధకులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ అంశంపై సీఎం మాట్లాడుతూ..."గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా గ్రీన్ హైడ్రోజన్ ప్రాధాన్యం పెరిగింది. పర్యావరణ హితాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి పెద్ద ఎత్తున జరగాలి. 2070 నాటికి కర్బన రహిత ఇంధనాలు వాడాలన్నది మన జాతీయ లక్ష్యం. తక్కువ ఖర్చుతో హరిత విద్యుత్ తయారీ, స్టోరేజ్?పై దృష్టి సారించాలి. కేంద్రం కూడా గ్రీన్ హైడ్రోజన్? పరిశోధన, ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకునేందుకు ఏపీ ఎప్పుడూ ముందు ఉంటుంది. ఇంధన ఖర్చు తగ్గాలి ప్రజలకు ప్రయోజనం చేకూరాలన్నదే ముఖ్యం. గ్రీన్ హైడ్రోజన్?తో అతి తక్కువ ఖర్చుతో విద్యుత్ ఇవ్వడం సాధ్యం. 2030 నాటికి 500 గిగావాట్ల గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంగా ప్రధాని నిర్ణయించారు. గ్రీన్ హైడ్రోజన్ తయారీ లక్ష్యంలో ఏపీ ప్రముఖ భాగస్వామిగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

### గ్రీన్ హైడ్రోజన్... గేమ్ ఛేంజర్

ఇంధన రంగంలో ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా పరిశోధనలు చేసి పరిష్కారం అన్వేషించాలని పరిశోధకులకు సీఎం పిలుపునిచ్చారు. సంప్రదాయ ఇంధన వనరుల కారణంగా తీవ్రమైన కాలుష్యం బారిన పడుతున్నామని నెట్ జీరో కార్బన్ లక్ష్యాల సాధనకు గ్రీన్ హైడ్రోజన్ లాంటి ఇంధనమే సరైన పరిష్కారమని సీఎం అన్నారు. ఇక సమీప భవిష్యత్ అంతా గ్రీన్ హైడ్రోజన్ దేనని.. ఇంధన రంగంలో అది గేమ్ ఛేంజర్ గా మారుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అయితే తక్కువ ఖర్చుతో సామాన్యులు కూడా వ్యయం భరించేలా ఉండే దీనిని ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఏపీలోనూ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ఇప్పటికే కార్యాచరణ ప్రారంభించామని ముఖ్యమంత్రి వెల్లడించారు. విశాఖలో ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ హైడ్రోజన్ తయారు చేసేందుకు ప్లాంట్ ను ఏర్పాటు చేస్తోందని అన్నారు. అలాగే కాకినాడలో గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కూడా త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు.

### గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సీఎం సమక్షంలో రూ.51 వేల కోట్లకు ఒప్పందాలు

ఏపీలో గ్రీన్ హైడ్రోజన్ , గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి చేసేందుకు రెండు సంస్థలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో సదస్సు వేదికగా ట్రాన్స్‌ఫర్మేటివ్ అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకున్నాయి. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం-ఆయా సంస్థల ప్రతినిధులు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. యూకేకు చెందిన యమ్నా సంస్థ రూ.16 వేల కోట్ల పెట్టుబడితో నెల్లూరు జిల్లా కృష్ణపట్నం వద్ద ఏడాదికి 1 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్ ను ఏర్పాటు చేసేందుకు ఎంఓయూ కుదుర్చుకుంది. అలాగే కేఎస్‌ఎహెచ్ ఇన్ఫ్రా సంస్థ మచిలీపట్నంలో 150 కిలోటన్నుల సామర్థ్యంతో గ్రీన్ హైడ్రోజన్ , 600 కిలోటన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి సామర్థ్యంతో ప్లాంట్లను ఏర్పాటు చేయనుంది. దీనికోసం రూ.35 వేల కోట్ల రూపాయల్ని పెట్టుబడి పెట్టనుంది. అంతకుముందు, సదస్సులో భాగంగా ఇంధన రంగానికి చెందిన వివిధ సంస్థల సీఈఓలు, ఎండీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖాముఖి భేటీ అయ్యారు. ఈ సదస్సుకు నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హాజరయ్యారు.

# మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి వేళాయె

మొదటి పేజి తరువాయి

ఉచిత పథకం అమల్లోకి వస్తే రద్దీ ఎంతమేర పెరుగుతుంది? తదితర అంశాలపై అంచనాలను సిద్ధం చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ అమల్లో భాగంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ఆగస్టు 15 నుంచి అందుబాటులోకి తెస్తోంది. పెరిగే రద్దీకి తగ్గట్టుగా బస్సుల సంఖ్యను పెంచాలని ఇటీవల సీఎం చంద్రబాబు ఆదేశించారు. అందుకుగాను కొత్త బస్సులను కొనుగోలు చేయాలా? లేదా అద్దె బస్సులు తీసుకోవాలా? అనే దానిపై చర్చించిన నేపథ్యంలో అధికారులు లెక్కలు తీస్తున్నారు. పక్క రాష్ట్రాల్లో అమలవుతున్న ఈ పథకాన్ని ఇప్పటికే మంత్రుల కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదించిన విషయం తెలిసిందే. 91.5 శాతం ప్రయాణికులు: ఆర్టీసీలో ప్రస్తుతం 11,449 బస్సులు ఉన్నాయి. వీటిల్లో ప్రధానంగా పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ బస్సులన్నింటితో కలిపి మొత్తం 6,561 బస్సులున్నాయి. ఇవన్నీ ఎక్కువగా ఉమ్మడి జిల్లాల్లోనే రాకపోకలు సాగిస్తున్నాయి. 1,897 ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉన్నాయి. అయితే వీటిలో దాదాపు 70 శాతం ఉమ్మడి జిల్లాలలోనే తిరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. వీటన్నింటితో కలిపి మొత్తం పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లన్నీ దాదాపు 8,458 బస్సులు ఉన్నాయి. ఇవన్నీ ఉమ్మడి జిల్లాల లోపలే తిరుగుతుండటం గమనార్హం. ప్రస్తుతం ప్రయాణిస్తున్న వారి లెక్కలను గమనించినట్లయితే పొరుగు జిల్లాలకు 8.5 శాతం మంది మాత్రమే ప్రయాణిస్తున్నట్లు వెల్లడైంది. మిగిలిన 91.5 శాతం ఉమ్మడి జిల్లాలలోనే ప్రయాణిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. బస్టాండ్ వసతులపైనా దృష్టి: ఉచిత బస్సు ప్రయాణంతో మరింత రద్దీ పెరగనున్న నేపథ్యంలో బస్టాండ్లలో వసతులు పెంచడంపైనా ఆర్టీసీ అధికారులు దృష్టి పెట్టారు. ప్రధానంగా 19 బస్టాండ్లలో నీటి శుద్ధి ప్లాంట్ల ద్వారా తాగునీటిని అందరికీ అందుబాటులో ఉంచనున్నారు. వీటి కోసం రూ.1.6 కోట్ల వ్యయంతో బస్టాండ్లలో మరుగుదొడ్ల మరమ్మతులను నిర్వహించగా, మరో రూ.2.5 కోట్లతో మరికొన్నింటిని సైతం నవీకరిస్తున్నారు. అంతేకాకుండా 3 సీట్లతో కూడిన 596 బెంచీలను ఇప్పటికే పలు బస్టాండ్లలో అమర్చారు. బస్టాండ్లలో మరమ్మతులు, పెయింటింగ్ పనులను త్వరగా పూర్తిచేసేలా అధికారులు పనుల్లో వేగాన్ని పెంచారు.

ఉమ్మడి జిల్లాల్లో ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సుల వివరాలు

పాత జిల్లాలు, కొత్త జిల్లాలవారీగా ప్రస్తుతం ఆయా కేటగిరీల్లో తిరుగుతున్న బస్సులు, రాకపోకలు సాగిస్తున్నవారి సంఖ్య, గ్రామీణ ప్రాంతాల్లో తిరిగే పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగుతో పాటు సిటీ బస్సులపైనా అధికారులు లెక్కలు తీస్తున్నారు. గుంటూరు, బాపట్ల జిల్లాలలో ఉచిత బస్సుల ప్రయాణ అవసరాలకు గాను సుమారు 40 బస్సులు అదనంగా అవసరమని అధికారులు అంచనా వేశారు. ప్రస్తుతం ఉన్న బస్సుల సామర్థ్యాన్ని మరింత మెరుగుపరచడం, స్పేర్‌గా ఉన్నవాటిని ఫిట్‌గా ఉంచడంపై సైతం అధికారులు దృష్టి సారించినట్లు సమాచారం. పథకం అమలుకు సంబంధించి విధివిధానాలు, మార్గదర్శకాలు విడుదల కావాల్సి ఉందని ఆర్టీసీ బాపట్ల రీజనల్ మేనేజర్, గుంటూరు ఇన్‌ఛార్జి ఆర్‌ఎం సామ్రాజ్యం చెప్పారు. రద్దీ పరిస్థితులపై అధ్యయనం చేస్తున్నామని తెలిపారు.



# ఎంపీ మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో చుక్కెదురు

మొదటి పేజి తరువాయి



ప్రశ్నించింది. ముందస్తు బెయిల్ పొందడానికి ఎలాంటి కారణాలు ఉన్నాయని పిటిషనర్ తరఫు న్యాయవాదిని ధర్మాసనం అడిగింది. విచారణ అనంతరం ముందస్తు బెయిల్ కోసం మిథున్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. లొంగిపోవడానికి సమయమిచ్చేందుకు కూడా సుప్రీంకోర్టు విముఖత చూపింది. మద్యం కేసులో ముందస్తు బెయిలు కోసం మిథున్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను ఇటీవల ఏపీ హైకోర్టు కొట్టేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అజ్ఞాతంలో ఎంపీ మిథున్‌రెడ్డి : మద్యం కుంభకోణం కేసులో మిథున్‌రెడ్డిపై సిట్ అధికారులు ఇప్పటికే లుకౌట్ సర్క్యులర్ (%బాజ%) జారీ చేశారు. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసిన నేపథ్యంలో విదేశాలకు పారిపోకుండా అడ్డుకునేందుకు ఈ ఎల్వోసీ ఇచ్చారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేసే అవకాశముందని ముందే గ్రహించిన మిథున్‌రెడ్డి అప్పటికే అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ప్రస్తుతం ఆయన ఎక్కడ దాక్కున్నారో తెలుసుకునేందుకు సిట్ బృందాలను ఏర్పాటు చేసింది. మద్యం కుంభకోణం కేసు వెలుగులోకి వచ్చిన తర్వాత మిథున్‌రెడ్డి అజ్ఞాతంలోకి వెళ్లిపోవటం ఇది రెండోసారి. ఈ కుంభకోణంలో తన ప్రమేయం సిట్ దర్యాప్తులో బయటపడిందని తెలియగానే మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ కోసం మార్చిలో హైకోర్టుకు వెళ్లారు. అప్పటికి ఆయన్ను ఈ కేసులో నిందితుడిగా చేర్చకపోవడంతో కోర్టు ఆ పిటిషన్‌ను కొట్టేసింది. మిథున్‌రెడ్డి కోసం సిట్ గాలింపు : తనను అరెస్టు చేస్తారేమోననే భయంతో మిథున్‌రెడ్డి అప్పట్లో అజ్ఞాతంలో ఉంటూనే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కోర్టులో విచారణ కొనసాగినంత కాలం అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ కల్పిస్తూ సుప్రీంకోర్టు ఆదేశాలివ్వటంతో బయటకొచ్చారు. ఇప్పుడు మళ్లీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. మిథున్‌రెడ్డి ఆచూకీ తెలిస్తే ఆయన్ను సిట్ అధికారులు వెంటనే అరెస్టు చేసే అవకాశముంది. మిథున్‌రెడ్డిదే మాస్టర్ మైండ్ : జగన్ ప్రభుత్వ హయాంలో నూతన మద్యం విధానం ముసుగులో 'వైఎస్సార్సీపీ ముఠా' సాగించిన దోపిడీ కుట్రకు రూపకల్పన, అమలుకు ఏర్పాట్లు, ముఠా సభ్యులకు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేయటంలో పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిదే మాస్టర్ మైండ్ అని సిట్ దర్యాప్తులో గుర్తించింది. డిస్టిలరీలు, సరఫరా కంపెనీల నుంచి ముడుపుల వసూళ్ల కోసం రాజ్ కెసిరెడ్డితో కలిసి హవాలా నెట్‌వర్క్ రూపొందించటంలో, వసూలు చేసిన డబ్బులను 'బిగ్‌బాస్'కు చేర్చటంలోనూ మిథున్?రెడ్డే కీలక పాత్ర అని సిట్ తేల్చింది. 'ఘరానా దోపిడీకి వీలుగా తొలుత కీలక స్థానాల్లో తమకు అనుకూలమైన అధికారులని నియమించుకున్నారు. ముడుపులు ఎలా వసూలు చేయొచ్చో మిగతా నిందితులతో కలిసి ప్లాన్ వేశారు. అంతకు ముందున్న పారదర్శక వ్యవస్థలన్నింటినీ తొలగించేసి స్కామ్?కి అనువైన సాఫ్ట్‌వేర్‌లు ప్రవేశపెట్టారు. రెండు విధాలా అనుచిత లబ్ధి : డబ్బులు ఇచ్చిన కంపెనీలకే అత్యధికంగా సరఫరా ఆర్డర్లు ఇస్తూ, అందుకు అంగీకరించని సంస్థలను పక్కనపెట్టారు. వాటి స్థానంలో సొంత బ్రాండ్లు తెచ్చారు. వాటి బేసిక్ ప్రైస్ (మూల ధర) భారీగా పెంచుకుని ఖజానాను కొల్లగొట్టారు. ఈ వ్యవహారాలన్నింటిలోనూ మిథున్‌రెడ్డే ప్రధాన పాత్ర పోషించారు' అని దర్యాప్తులో నిర్ధారించింది. ముడుపులు కొల్లగొట్టటం, సొంత బ్రాండ్ల మద్యానికి ఎక్కువగా ఆర్డర్లు ఇచ్చుకోవటం ద్వారా మిథున్‌రెడ్డి రెండు విధాలా అనుచిత లబ్ధి పొందినట్లు సిట్ గుర్తించింది. ఈ స్కామ్?లో మిథున్?రెడ్డి ప్రమేయంపై కీలక ఆధారాలు లభించటంతో నాలుగో నిందితుడిగా (ఏ4) సిట్ చేర్చింది.

# ఆర్జీ కార్ హత్యాచార నిందితులను టీఎంసీ కాపాడే ప్రయత్నం : మమతపై మోదీ విమర్శలు



ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. దేశంలో కనిపిస్తున్న మార్పులే అందుకు కారణమని, వాటిపైనే అభివృద్ధి చెందిన భారత్ అనే భవనం నిర్మితమవుతుందని చెప్పారు. బంగాల్‌లో ఆయిల్, గ్యాస్, పవర్, రైల్, రోడ్డు రంగాలకు సంబంధించి 5వేల 4వందల కోట్ల వ్యయంతో కూడిన అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం దుర్గాపూర్‌లో జరిగిన సభలో పాల్గొన్న ప్రధాని మోదీ, మమతా బెనర్జీ సారథ్యంలోని టీఎంసీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆర్జీ కార్ ఆస్పత్రిలో జరిగిన హత్యాచార ఘటనలో టీఎంసీ ప్రభుత్వం నిందితులను కాపాడే ప్రయత్నం చేసిందని దుయ్యబట్టారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బెంగాలీలు గౌరవించబడుతున్నట్లు చెప్పారు. తమకు బెంగాల్ అస్థిత్వమే ముఖ్యమని ప్రధాని మోదీ అన్నారు. “దుర్గాపూర్, రఘునాథ్‌పూర్‌లోని ఉక్కు, విద్యుత్ ప్లాంట్లలో కొత్త సాంకేతికత నెలకొల్పాం. అందుకోసం రూ.15వేల కోట్ల పెట్టుబడులు పెట్టాం. ఆ ఫ్యాక్టరీలు ప్రపంచంతో పోటీపడేలా మరింత సమర్థంగా మారాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయినందుకు బంగాల్ ప్రజలను అభినందిస్తున్నాను. పరిశ్రమలు లేదా వ్యవసాయం సహా అన్ని రంగాలు 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలనే సంకల్పంతో పనిచేస్తున్నాయి. అభివృద్ధి నుంచి స్వావలంబన, ఉపాధి నుంచి ఆత్మనిర్భర్‌తా, సున్నితత్వం నుంచి సుపరిపాలన అనే విలువలతో ముందుకు సాగుతూ బంగాల్‌ను దేశాభివృద్ధి యాత్రలో గొప్ప చోదకశక్తిగా మార్చి తీరుతాం.”

# పరిష్కరించాలని చూస్తే.. తప్పుపడతారా..

మొదటి పేజి తరువాయి



శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏపీ, తెలంగాణ జల వివాదం పరిష్కంచాలని ప్రయత్నిస్తే తప్పుపడుతున్నారని మండిపడ్డారు. నీటి విషయంలో రెండు రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడతామని స్పష్టం చేశారు. ఈ సమస్యను జల వివాదం కమిటీ పరిష్కరిస్తుందని చెప్పుకొచ్చారు. నీటికి సంబంధించి తెలంగాణకు అన్యాయం జరగనివ్వమని వెల్లడించారు. బీఆర్ఎస్ వాళ్లు మళ్లీ తెలంగాణ వాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అప్పుడు కిషన్ రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్టు అనుమానం వస్తోందని ఆరోపించారు.

### ఎందుకు అరెస్ట్ చేయలేదు?

ఫోన్ ట్యాపింగ్‌తో కేసీఆర్ జల్సాలు చేశారని విరుచుకుపడ్డారు బండి సంజయ్. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. 'తెలంగాణలో ఏ గ్రామానికైనా వస్తా. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిపై చర్చిద్దామా?. ఇందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ సిద్ధమా?' అంటూ సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలు విసిగిపోయారన్నారు. రెండు పార్టీల నేతలు తిట్టుకోవడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలను ప్రజలు నిలదీస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలే తమ ప్రచార కర్తలని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వడం లేదని.. గ్రామీణ వ్యవస్థ సర్వనాశనం అవుతోందని అన్నారు. తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టైందంటూ వ్యాఖ్యలు చేశారు కేంద్రమంత్రి. తెలంగాణకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి రేపు (శనివారం) వస్తున్నారని, వ్యాగన్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని తెలిపారు. అన్ని స్కామ్‌లు పక్కకు పోయాయని.. ఏ ఒక్క స్కామ్‌లోనూ కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు. రెండు పార్టీలు ఒక్కటే అని.. 'నువ్వు కొట్టినట్టు చెయ్ నేను ఏడ్చినట్టు చేస్తా' అనే ధోరణిలో ఉన్నారంటూ కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు చేశారు.

### బీసీలకు అన్యాయం..

మరోవైపు బీసీలకు రేవంత్ సర్కార్ అన్యాయం చేస్తోందని ఆరోపించారు. 42 శాతంలో 10 శాతం ముస్లింలే ఉన్నారని.. ఇప్పటికే ఉన్న 23 శాతంలో అదనంగా ఇచ్చేది ఐదు శాతమే అని అన్నారు. బీసీలకు వైఎస్ రాజశేఖర్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించడంతో ప్రజాప్రతినిధులు కావాల్సిన బీసీల స్థానాల్లో ఎంఐఎం వాళ్లు అయ్యారన్నారు. ఇప్పుడు జనాభా దామాషా ప్రకారం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని.. దాంట్లో ముస్లింలను కలపొద్దని కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# సంపాదకీయం

## మోదీ 75 భగవత్ మాటలో మర్మమేమిటి


'మా కాంగ్రెస్‌లో ముఠా కుమ్ములాటలు బహిరంగంగా జరుగుతాయి. ఎటువంటి దాపరికం ఉండదు. భారతీయ జనతా పార్టీలో కలహాలు, కుమ్ములాటలు అన్నీ మూడోవాడి కంటికి కనిపించకుండా గుట్టుగా సంభవిస్తుంటాయి' అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఒకరు వాపోయారు. బహిరంగ ఆరోపణలు, ప్రత్యారోపణలతో స్వీయ లక్ష్యాలు సాధించుకోలేకపోగా ప్రత్యర్థి పార్టీలకు ప్రయోజనాలు చేకూర్చడమనే ప్రవృత్తి కాంగ్రెస్ నేతలలో మెండుగా కనిపిస్తోంది. కేరళలో శశిథరూర్, పీసీసీ నాయకుల మధ్య వాగ్వాదాలుబీ కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వర్గాల పరస్పర నిందలు అందుకు తాజా నిదర్శనాలు. కాంగ్రెస్‌కు విరుద్ధంగా బీజేపీ, సంఘ్ పరివార్‌లో అధికారానికి, ఆధిపత్యానికి అంతర్గత పోటీలు చాలా చాలా అరుదుగా మాత్రమే ప్రజల దృష్టికి వస్తాయి. కారణమేమిటి? చిన్నపాటి జగడం సైతం మీడియా దృష్టికి వెళ్లకుండా సంఘీయులు, బీజేపీ శ్రేణులు అత్యంత జాగ్రత్త వహించడమేనని చెప్పవచ్చు. ఉత్తరప్రదేశ్ పాలనా వ్యవహారాలలో పెత్తనానికై అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్ మధ్య ఎడతెగని పోటీ, బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపికలో నెలల తరబడి జాప్యానికి ఆరెస్సెస్, బీజేపీ పెద్దల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడం పతాక శీర్షికలుగా కాదు కదా వార్తలుగా కూడా కనిపించడం అరుదే. అంతర్గతంగా జరుగుతోన్న వాదోపవాదాల గురించి ఏమి మాట్లాడితే ఏమి ముప్పు వాటిల్లుతుందో అన్న భయాందోళనలు సంఘ్, బీజేపీ శ్రేణులను కట్టడి చేయడం పరిపాటి. ప్రజా జీవితంలో ఉన్నవారు 75 ఏళ్ల వయస్సు రాగానే బాధ్యతల నుంచి వైదొలగాలని, పదవీ విరమణ చేయాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సర్ సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ సలహా ఇవ్వడం పలువురిని విస్మయపరిచింది, ఎంతో మందిని దిగ్భ్రాంతిపరిచింది, కొంత మందికి కించిత్ అసంతృప్తి కలిగించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఏడాది సెప్టెంబర్‌లో 75వ పుట్టిన రోజు జరుపుకోనున్నారు. అదే నెలలో మోహన్ భగవత్ సైతం 75వ పుట్టిన రోజు జరుపుకోనున్నారు. సంఘ్ అధినేత వ్యాఖ్యలకు ప్రతిపక్షాలు వెన్వెంటనే ఆనందోత్సాహాలతో ప్రతిస్పందించాయి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారసుడు ఎవరో తక్షణమే నిర్ణయించేందుకు సంఘ్ నాయకత్వం ఆరాటపడుతోందని అనేందుకు భగవత్ వ్యాఖ్యలే తార్కాణమని విపక్షాలు గట్టిగా అభిప్రాయపడుతున్నాయి. 'మోదీ తరువాత, ఎవరు?' దశాబ్దాల క్రితం నాటి 'నెహ్రూ తరువాత, ఎవరు?' అన్న చర్చను జ్ఞాపకం చేస్తోంది. మోదీ తరువాత ఎవరు అన్నది చాలా ఆసక్తికరమైన విషయం, సందేహం లేదు. చర్చలు మొదలయ్యాయి, ముమ్మరమయ్యాయి. అయితే వాస్తవాన్ని పరిశీలిస్తే వాద్‌నగర్ నుంచి ప్రభవించిన వ్యక్తి చాలా మంది ఆశిస్తున్నట్టుగా చాలా తొందరగా ఆ ప్రతిష్ఠాత్మక పదవి నుంచి వెళ్లిపోతారా? పోరు, కచ్చితంగా. 2024 సార్వత్రిక ఎన్నికలపై నేను రాసిన పుస్తకంలో పేర్కొన్న ఒక ఆసక్తికరమైన ఉదంతాన్ని ఇక్కడ కూడా ప్రస్తావిస్తాను. ఆరు నూరైనా సరే అధికారంలో కొనసాగడమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రగాఢంగా ఆకాంక్షిస్తారనేది ఆ ఉదంతం విశదం చేస్తుంది. నవ యువకుడిగా ఉన్నప్పుడు మోదీ అహ్మదాబాద్‌లో తన బాబాయి టీ స్టాల్‌లో కొంతకాలం పనిచేశారు. వాద్‌నగర్ నుంచి అహ్మదాబాద్‌కు రాష్ట్ర ప్రభుత్వ రవాణా సంస్థ బస్సులో వెళుతుండేవారు. అదే బస్సులో తిరిగి వాద్‌నగర్‌కు వెళ్లేవారు.. అహ్మదాబాద్ చేరగానే తిరిగి వెళ్లేందుకు సీటు రిజర్వేషన్‌కై తన బ్యాగ్‌ను బస్సులోనే వదిలివేసేవారట! ఈ కథ నుంచి తెలుసుకోవల్సిన విషయమేమిటి? మోదీ ఒకసారి ఒక కుర్చీలో కూర్చుంటే దాన్ని మరెవరూ ఆయన నుంచి లాక్కోలేరు! గుజరాత్ కాంగ్రెస్ నాయకుడు ఒకరు ఈ ఆసక్తికరమైన కథను నాకు చెప్పారు. నిజం కావచ్చు, కాకపోవచ్చు. అయితే దానిలో అంతర్లీనంగా ఉన్న సందేశమిది: అధికారం చెలాయించడం, పెత్తనం చేయడం మోదీ సహజ స్వభావం. తన భవిష్యత్తుపై తనకు పూర్తి నియంత్రణ లేకపోవడమనేది ఆయనకు సుతరామూ నచ్చని విషయం. అటువంటి నాయకులు పదవీ విరమణ చేయడం కాదు కదా అప్రధానంగా ఉండడానికి కూడా ఏ మాత్రం ఇష్టపడరు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులు ఏ విషయం పైన అయినా ఆచితూచి మాట్లాడుతారు. మరి మోహన్ భగవత్ హఠాత్తుగా పదవీ విరమణకు 75 సంవత్సరాల వయస్సు గురించి ఎందుకు ప్రస్తావించారు? సంఘ్‌లో ఒక వర్గంవారు బీజేపీలో తరం మార్పును కోరుకుంటున్నారని అధికార నడవాలలో గుసగుసలు గట్టిగా విన్పిస్తున్నాయి. బీజేపీ, ఆరెస్సెస్ నాయకత్వాల మధ్య గుంజాటన 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంలో బహిర్గతమయింది. ఆరెస్సెస్ మద్దతు తప్పనిసరిగా అవసరమైన నాటి కాలం నుంచి బీజేపీ ఇప్పుడు బాగా ఎదిగిందని, తన వ్యవహారాలను తానే బాగా చక్కదిద్దుకోగల శక్తి సామర్థ్యాలను సంపూర్ణంగా సంతరించుకున్నదని పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఒక జాతీయ దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రకటించారు. నడ్డా వ్యాఖ్యలు సంఘ్ పరివార్ నాయకత్వ శ్రేణుల్లో ఆందోళనను రేకెత్తించాయి. మోదీ ఆరాధన కేంద్రంగా పెంపొందిన రాజకీయ పరిస్థితుల పట్ల ఆరెస్సెస్ నాయకత్వంలో నెలకొన్న అసంతృప్తి, చిరాకును ఆ ఆందోళన ప్రతిబింబించింది. పెచ్చరిల్లిపోతున్న మోదీ వ్యక్తిపూజ పట్ల మోహన్ భగవత్ తన ఆవేదనను గత సెప్టెంబర్‌లో వెలువరించిన ఒక ఉపన్యాసంలో ఇలా వ్యక్తం చేశారు: 'ప్రజాహిత కృషి ద్వారా ప్రతి ఒక్కరూ గౌరవాదరాలు పొందవచ్చు. అయితే మనం అటువంటి సమున్నత స్థితికి చేరామా లేదా అన్నది నిర్ణయించవలసింది ఇతరులే కాని మనకు మనమే కాదు. ఎవరైనా సరే తనకు తానుగా భగవంతుడనని ఎట్టి పరిస్థితులలోను ప్రకటించుకోకూడదు'. మోదీని ఉద్దేశించే భగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని నిశ్చితంగా చెప్పవచ్చు. అయితే తమ రాజకీయ, భావజాల ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలంటే మోదీ

# ఎన్నదగిన తీర్పు



తబ్లీగీ జమాత్‌తో సంబంధాలుండి, కరోనా మహమ్మారి వ్యాపించిన కాలంలో అక్రమంగా 190 మంది విదేశీయులకు వివిధ మసీదుల్లో ఆశ్రయం కల్పించిన కేసుల్లో మన పౌరులు 70 మందిపై దాఖలైన ఎఫ్ఐఆర్‌లనూ, తదుపరి విచారణలనూ, వివిధ కేసుల కింద వారిపై దాఖలైన చార్జి షీట్లనూ కొట్టివేస్తూ ఢిల్లీ హైకోర్టు గురువారం వెల్లడించిన తీర్పు అనేక విధాల ఎన్నదగినది. 2020 మార్చిలో 24 తేదీ నుంచి 30 వరకూ 195 మంది విదేశీయులకు ఆశ్రయమిచ్చారన్నది వీరిపై ప్రధాన ఆరోపణ. వాస్తవానికి విదేశీయుల్ని కూడా ఎఫ్ఐఆర్‌లలో ప్రస్తావించినా చార్జిషీట్లు దాఖ లైన సమయానికి వారి పేర్లు తొలగించారు. ఒక నేరానికి రెండుసార్లు శిక్షించరాదన్న సూత్రాన్ని ఆధారం చేసుకుని కొందరిపై చార్జిషీట్ల దాఖలు సమయంలోనే మేజిస్ట్రేట్ కోర్టు నిరాకరించింది. ఢిల్లీలోని నిజాముద్దీన్ మర్కజ్ మసీదులో వేలాది మందితో మార్చి మొదటివారంలో నిర్వహించిన మతపరమైన కార్యక్రమం సందర్భంగా ఈ కేసులు దాఖలయ్యాయి. అప్పుడున్న ప్రత్యేక పరిస్థితి వేరు. అది కోవిడ్ మహమ్మారి వ్యాపిస్తున్న సమయం. అందువల్ల వేలమంది కోవిడ్ నిబంధనలకు విరుద్ధంగా ఒకచోట గుమిగూడారన్నది ఆందోళనకరమే. చట్టవిరుద్ధమైనప్పుడు ఎవరినీ ఉపేక్షించాల్సిన అవసరం లేదు. కానీ అదేమీ రహస్య సమావేశం కాదు. ఆ కార్యక్రమానికి ప్రభుత్వ విభాగాల నుంచి నిర్వాహకులు ముందస్తు అనుమతులు పొందారు. మార్చి 24న రాత్రి దేశవ్యాప్తంగా లాక్‌డౌన్ విధించగా, అంతకుముందు మార్చి 13న దేశవ్యాప్తంగా అంటురోగాల చట్టం అమలవు తుందని ప్రకటించారు. అప్పటికి కూడా కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కరోనా వైరస్‌ను 'ఆరోగ్యపర మైన ఆత్యయిక స్థితి'గా ఇంకా పరిగణించటం మొదలుపెట్టలేదు. అంతక్రితం అనుమతులిచ్చినా వాటిని రద్దుచేయకపోవటానికి ప్రభుత్వ విభాగాల్లో వ్యాధి తీవ్రత, పెనువేగంతో వ్యాపించే దాని తీరుతెన్నులపై అవగాహన లేకపోవటమే కారణం. తబ్లీగీ నిర్వాహకులు చెబుతున్న కారణాలు కూడా వున్నాయి. వ్యాధి తీవ్రత అర్థమైన తర్వాత అందరినీ స్వస్థలాలకు పంపించాలని నిర్ణయించినా లాక్‌డౌన్ వల్ల సాధ్యపడక వివిధ మసీదుల్లో ఆశ్రయమివ్వక తప్పలేదని వారి సంజాయిషీ. కానీ ఈ కార్యక్రమాన్ని ప్రధాన స్రవంతి మీడియాతోపాటు సామాజిక మాధ్యమాలు ఒక భూతంలా చిత్రించాయి. కరోనా మహమ్మారిని వ్యాప్తి చేయటం కోసం కుట్రపూరితంగా ఈ కార్య క్రమాన్ని నిర్వహించారన్న అపవాదు వేశారు. తబ్లీగీ ఒక 'సూపర్ స్ప్రెడర్' అనీ, దానివల్ల 4,000 మంది కరోనా బారిన పడ్డారని ప్రచారం సాగించారు. వారు సక్రమంగా వీసాలు తీసుకుని వచ్చిన విదేశీయులనీ, ఆ కార్యక్రమానికి అన్ని అనుమతులూ ఉన్నాయనీ తెలియనట్టు నటించారు. వచ్చిన వారంతా నిబంధనల ప్రకారం తమ తమ దేశాల్లో, భారత్ గడ్డపై అడుగుపెట్టాక ఇక్కడ కరోనా పరీక్షలు జరిపించుకుని, ఆ వైరస్ లేదని నిర్ధారణ అయినవారు. కరోనా తీవ్రత దాఖలా కనబడ్డాక నిర్వాహకుల వద్దకెళ్లి వెంటనే నిలిపేయాలని ఉత్తర్వులిస్తే తప్పు బట్టాల్సిన పని లేదు. అది చేయ కుండా, విదేశాల నుంచి వచ్చినవారికి ప్రత్యామ్నాయ సదుపాయాలేమీ కల్పించకుండా మసీదుల్లో రహస్యంగా ఆశ్రయం పొందినట్టు చూపటం ద్వారా సాధించిందేమిటి? ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అది పూర్తయ్యాక ప్రచారం నిమిత్తం దేశంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లారు.అలాంటి వారిపై తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రల్లో సైతం కేసులు నమోదయ్యాయి. తబ్లీగీ కార్యక్రమాలు మన దేశానికి కొత్తగాదు. ప్రతి యేటా జరుగుతుంటాయి. ఢిల్లీకి సమీపంలోని మేవాత్‌లో మౌలానా మహమ్మద్ ఇలియాసి అనే ఆధ్యాత్మికవేత్త ముస్లిం మతానుయాయుల్లో ఆధ్యాత్మికత సన్నగిల్లుతున్నదని, స్వార్థం పెరిగి స్వప్రయోజనాలే పరమావధి అవుతున్నదని భావించి వారిలో కరుణ, దయ, నిరాడంబరత, ఆధ్యాత్మికత పెంపొందించటానికి తబ్లీగీని ప్రారంభించారు. దీనికి విదేశాల్లో సైతం ఆదరణ లభించటం, అక్కడినుంచి ఏటా వందల సంఖ్యలో హాజరై మతపరమైన మౌలిక విలువలు గ్రహించి, అటు తర్వాత ఆ మతస్థుల్లో వాటిని ప్రచారం చేయటం రివాజుగా వస్తోంది. తబ్లీగీ ప్రధాన కార్యాలయం మర్కజ్ మసీదులోనే వుంటుంది. బొంబాయి హైకోర్టు తబ్లీగీ అనుయాయుల విషయంలో పోలీసుల వైఖరిని 2021లో తీవ్రంగా తప్పు బట్టింది. మతపరమైన ఆదర్శాన్నీ, సంస్కరణనూ బోధించే యువకులను కోవిడ్ వ్యాప్తిచెందిన సమయంలో ఆదుకోవాల్సింది పోయి, వారిని జైలుపాలు చేయటం, అక్కడ దుర్భర పరిస్థితుల మధ్య వారు గడపాల్సి రావటం విచారకరమని వారిని విడుదల చేస్తూ ఇచ్చిన తీర్పులో న్యాయ మూర్తులు వ్యాఖ్యానించటం గమనార్హం. మద్రాసు, కర్ణాటక హైకోర్టులు సైతం తబ్లీగీలపై కేసులు బనాయించటం, వారిని నిర్బంధించటం అహేతుకం, అన్యాయం అని దుయ్యబట్టాయి. తాజాగా ఢిల్లీ హైకోర్టు 70 మంది పౌరులను వివిధ కేసుల నుంచీ, ఎఫ్ఐఆర్‌ల నుంచీ, విచా రణల నుంచీ విముక్తుల్ని చేయటం హర్షించదగ్గది. తప్పుడు ప్రచారాలకు దిగి, విద్వేషాలను రెచ్చ గొట్టి తాత్కాలికంగా లబ్ధిపొందేవారు ఈ దేశంలో స్వతంత్ర న్యాయవ్యవస్థ వున్నదని, కొంత ఆలస్యం జరిగినా అంతిమంగా న్యాయం లభించటం ఖాయమని గుర్తించటం లేదు. సామాజిక మాధ్యమాల మాటెలా వున్నా, ప్రధాన స్రవంతి మీడియా సైతం వార్తలకు మతం రంగు పులిమి అపచారం చేస్తున్నదని సాక్షాత్తూ సుప్రీంకోర్టు 2021 సెప్టెంబర్‌లో వ్యాఖ్యానించింది. తాజా తీర్పయినా అటువంటివారి కళ్లు తెరిపించాలి. బాధ్యతాయుత ప్రవర్తనా శైలినీ, జవాబుదారీ తనాన్నీ వారిలో పెంపొందించాలి.

# వెయ్యితో గౌరవంగా వేగేది ఎట్లా?



పదవీ విరమణ పొందిన ఓ జర్నలిస్టు మిత్రుడితో మాట్లాడుతుంటే పెన్షన్ ప్రస్తావన వచ్చింది. నాకు ఎలాంటి పెన్షన్ రావడం లేదని అతను చెప్పాడు. అలా ఎందుకని కొంతసేపు మాట్లాడిన తర్వాత అతను చెప్పిన విషయం విన్నాక బాధేసింది. 'నాకు నెలకు రూ. 2 వేల పెన్షన్ వస్తుంది. ఈ విషయం చెప్తే నవ్వుతారు. అందుకే, ఇంట్లో కూడా చెప్పలేదు. నా ఉద్యోగానికి పెన్షన్ ఉండదని చెప్పాను. తల్లిదండ్రులతో పాటు చాలామంది బంధువులు ప్రభుత్వ ఉద్యోగులుగా పదవీ విరమణ పొందారు. వాళ్లు వేలాది రూపాయలు పెన్షన్ పొందుతున్నప్పుడు నేను రూ. 2 వేల పెన్షన్ అని చెప్తే నా పరువు పోతుంది. దానికన్నా అసలు పెన్షన్ ఉండదని చెప్తేనే గౌరవం. అందుకే చెప్పలేదు' అని నాతో చెప్పాడు. 'మూడు దశాబ్దాల పాటు ఉద్యోగం చేస్తే, పెన్షన్ కోసం మన జీతం నుంచి కొంత జమ చేసుకొని మనకు రూ. 2 వేల పెన్షన్ ఇవ్వడానికి పాలకులకు సిగ్గు లేనప్పుడు మనకు వచ్చే పెన్షన్ ఎంతో చెప్పుకొంటే తప్పేమిటి?' అని నా అభిప్రాయం నేను చెప్పాను. నెలకు రూ.500 ఇస్తాను, దీంతో పండుగ చేసుకో, నెలంతా ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో బతకమని ఎవరికైనా చెప్తే ఎలా ఉంటుంది? క్రూరమైన జోక్‌గా అనిపిస్తుంది కదూ. ఓ సినిమాలో అలీ భిక్షగాడిగా నటిస్తాడు. రూపాయి నాణెం భిక్షం వేసి పండుగ చేసుకో అంటే.. ఏ పండుగ చేసుకోవాలి 'దసరానా, దీపావళా, రంజానా?' అని అలీ అడుగుతాడు. ఈ సీన్ సినిమాలో బాగా పండింది. సినిమా కాబట్టి నవ్వుకున్నాం. కానీ, కేంద్ర ప్రభుత్వం కొన్ని లక్షల కుటుంబాలపై ఇలాంటి క్రూయల్ జోక్ వేస్తూ నవ్వుకుంటున్నది. సినిమాలో ఈ జోక్ కన్నా క్రూయల్‌గా దేశంలో 13 లక్షల మందికి నెలకు కేవలం రూ.500 పెన్షన్ ఇస్తూ పండుగ చేసుకోమంటున్నారు. నెలకు రూ.500 లోపు పెన్షన్ వస్తున్న రిటైర్డ్ ఉద్యోగులు కూడా ఉన్నారు. రూ. 3 వేల పెన్షన్ వస్తే పెన్షన్‌దారుల్లో వారు సంపన్న వర్గం అన్నట్టు. ఎంప్లాయిస్ పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్-95) కింద పదవీ విమరణ పొందిన ఉద్యోగికి పెన్షన్ చెల్లిస్తారు. ప్రైవేటు రంగంలో పనిచేసే ప్రతి ఉద్యోగికి ఈ సౌకర్యం ఉండదు. కొన్ని కంపెనీలకే వర్తిస్తుంది. మహా మహా మీడియా సంస్థల్లో సైతం ఈ మాత్రం సౌకర్యం కూడా ఉండదు. రిటైర్‌మెంట్ తర్వాత ఆర్థికభద్రత, వృద్ధాప్యంలో జీవన వ్యయం కోసం, వృద్ధాప్యంలో ఆదాయ భరోసా, కుటుంబ రక్షణ, ఉద్యోగులకు ప్రోత్సాహం వంటి ఎన్నో ఉదాత్త ఆశయాలతో ఈ పెన్షన్ పథకాన్ని అమలుచేస్తున్నారట. ఇచ్చేది నెలకు ఐదు వందలే అయి నా, ఆశయాలు మాత్రం అద్భుతంగా ఉన్నాయి. రూ.వెయ్యి లేదా రూ.ఐదు వందల పెన్షన్‌తో రిటైర్‌మెంట్ జీవితాన్ని గౌరవప్రదంగా జీవించమని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నది. గౌరవప్రదంగా బతికేందుకు ఆ ఐదు వందల రూపాయల్లో దేనికి ఎంత ఖర్చు చేయాలో కూడా కేంద్రం సూచిస్తే బాగుండేది. ఇది కూడా ప్రభుత్వం ఉదారంగా, పెద్ద మనసుతో ఇవ్వడం లేదు. ఉద్యోగి జీతం నుంచి మూడు దశాబ్దాలపాటు కొంత మొత్తం కట్ చేసుకొని పదవీ విరమణ పొందాక పెన్షన్ ఇస్తుంది. ఈపీఎస్ 95 కింద మొత్తం పెన్షన్‌దారుల సంఖ్య 78 లక్షలు కాగా, వీరిలో 36 లక్షల మంది రూ.1000 కన్నా తక్కువ పెన్షన్ పొందుతున్నవాళ్లున్నారు. 2014లోనే కనీస పెన్షన్‌ను రూ.1000 చేశారు. కనీస పెన్షన్ వెయ్యి అంటే, ఎవరికైనా కనీసం రూ.వెయ్యి పెన్షన్ వస్తుందనుకుంటాం. దీనిలో ఓ మ్యాజిక్ ఉంది. కనీస పెన్షన్ వెయ్యి అయినా 36 లక్షల మందికి రూ.వెయ్యి లోపు పెన్షన్ వస్తుంది. 13 లక్షల మందికి రూ.700లోపు వస్తుంది. రూ.500 పెన్షన్ వచ్చే వాళ్లూ ఉన్నారు. మోదీ ప్రధాని పదవి చేపట్టిన తర్వాత గత పదేండ్ల నుంచి మినిమం పెన్షన్ రూ.7 వేలు చేస్తారని, కాదు, రూ.8 వేలు అని జోరుగా ప్రచారం సాగింది. రిటైర్డ్ ఉద్యోగులు చాలామంది చెయ్యి నొప్పి పెట్టేవిధంగా మోదీని కీర్తిస్తూ వాట్సాప్ యూనివర్సిటీల మెసేజ్‌లు ఫార్వర్డ్ చేస్తూపోయారు కానీ, కనీస పెన్షన్ ఈ పదకొండేండ్లలో రూపాయి కూడా పెంచలేదు. పెన్షన్‌దారులు, రిటైర్ కావలసినవారు కోట్లలో ఉంటారు కాబట్టి, కనీస పెన్షన్ రూ.8 వేలు అని వెబ్‌సైట్‌లో వార్త రాగానే వేలమంది క్లిక్ చేస్తారు. వ్యూయర్‌షిప్ కోసం పదేండ్ల నుంచి చాలా వెబ్‌సైట్లు, యూట్యూబ్ చానళ్లు రూ.8 వేల పెన్షన్ గురించి రోజూ వార్తలు ప్రసారం చేస్తున్నాయి. కానీ, కేంద్రం పైసా పెంచలేదు. వృద్ధులకు గౌరవప్రదమైన జీవితం గడపడానికి తెలంగాణలో రూ.2 వేల పెన్షన్ చెల్లిస్తున్నారు. ఆంధ్రాలో నెలకు రూ. 4 వేల పెన్షన్ చెల్లిస్తున్నారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో రూ.4 వేల పెన్షన్ అని చెప్పి 18 నెలలవుతున్నా అమలుచేయడం లేదు. వృద్ధులకు రాష్ట్రాలు రూ.4 వేల పెన్షన్ చెల్లిస్తుంటే, ఉద్యోగి జీతం నుంచి కొంత మొత్తం తీసుకొని కేంద్రం మాత్రం రూ.500, రూ.1000 పెన్షన్ చెల్లించడం బాధాకరం. కేంద్ర మంత్రివర్గ సమావేశం జరిగినా, భవిష్య నిధి ట్రస్ట్ సమావేశం జరిగినా పెన్షన్ పెంచుతారని లక్షల మంది రిటైర్డ్ ఉద్యోగులు ఆశగా ఎదురు చూస్తుంటారు. పదేండ్ల నుంచి వార్తల్లో తప్ప వాస్తవంలో పెన్షన్ పెంచే సూచనలు కనిపించడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు సగం జీతం పెన్షన్‌గా వస్తుంది. చాలామందికి ఉద్యోగంలో ఉన్నప్పుడు వచ్చిన జీతం కన్నా రెట్టింపు పెన్షన్ వస్తుంది. ఈపీఎస్ కింద హయ్యర్ పెన్షన్ చెల్లించాలని 2022, నవంబర్ 4న సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. తీర్పు వచ్చిన సమయంలో జీ బిజినెస్ హిందీ ఛానల్ చూస్తున్నాను. అన్ని వార్తలు నిలిపివేసి దేశంలో కోట్ల మందిపై ప్రభావం చూపే చారిత్రాత్మక తీర్పు అని హడావుడి. చర్చలో భవిష్య నిధి రిటైర్డ్ ఉన్నతాధికారిని పిలిచారు. అంత హడావుడి చేస్తున్నా ఆ అధికారి మాత్రం నెమ్మదిగా 'అంత హడావుడి చేయాల్సిన అవసరం లేదు. భవిష్య నిధి ట్రస్ట్ వద్ద అన్ని నిధుల్లేవు. తీర్పును అమలుచేయడం సాధ్యం కాద'ని చెప్పారు. ఆయన చెప్పినట్టే జరిగింది. మూడేండ్లయినా సుప్రీం కోర్టు తీర్పు అమలుకు నోచుకోలేదు. ఏదో ఒక వంకతో హయ్యర్ పెన్షన్‌ను దాటవేస్తున్నారు. కనీస పెన్షన్‌ను కూడా పెంచడం లేదు. ఈపీఎస్ పథకం కింద జీతానికి కోత పెట్టి వెయ్యి, రెండు వేల పెన్షన్ పొందడం కన్నా ఉద్యోగంలో చేరిన మొదటి నెల అంతే మొత్తం మ్యూచువల్ ఫండ్‌లో వేసుకున్నా పదవీ విరమణ పొందిన తర్వాత ఇంతకన్నా ఎన్నో రెట్లు ఎక్కువ మొత్తం పొందవచ్చు. నిజానికి ప్రైవేటు ఉద్యోగులే జీతం కోతతో ప్రభుత్వానికి డబ్బులు ఇస్తున్నారు. తాము చెల్లించే దానికన్నా పొందుతున్న పెన్షన్ చాలా తక్కువ. పెన్షన్ గురించి చెప్పుకోవడం రిటైర్డ్ అయినవారికి సిగ్గుచేటుగా ఉన్నది. కానీ, పాలకులకు చీమ కుట్టినట్టు కూడా లేదు.

# భారతీయ భాషలన్నీ జాతీయ భాషలే!




భారతదేశం బహు భాషా సంస్కృతికి నిలయం. ఇక్కడి ప్రతీ భాష ప్రజల గుర్తింపు, సంస్కృతికి ప్రతిబింబం. సమాచార మార్పిడిలో భాష కీలక పాత్ర పోషిస్తుంది. దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించాలంటే భాషా వైవిధ్యాన్ని గౌరవించడం, అన్ని భాషలకూ సమాన ప్రాధాన్యత ఇవ్వడం అత్యవసరం. రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షిస్తూ, అన్ని భాషలనూ ఆదరించడం ద్వారానే భారత్ బలమైన, ఐక్య దేశంగా ముందుకు సాగుతుంది.

ఈ చట్టం మన గోప్యతకు రక్షణ ఇవ్వగలదా?

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 343(1) ప్రకారం హిందీని రాజభాషగా గుర్తించడానికి ప్రధాన కారణాలు.. జాతీయ సమైక్యత, పాలనా సౌలభ్యం, సాంస్కృతిక వారసత్వం, ప్రపంచ వేదికపై ప్రాతినిధ్యం. అయితే, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, హిందీని జాతీయ భాషగా ప్రచారం చేసే ప్రయత్నాలు తీవ్ర వివాదాలకు దారి తీశాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు, హిందీని రుద్దే ప్రయత్నాలను సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఇతర భాషల మనోభావాలను దెబ్బతీస్తుందని విమర్శిస్తున్నాయి.

వలస కార్మికులకు రక్షణ ఏది?

హిందీని కేంద్రం ప్రోత్సహించడంతో..

ఇటీవల కేంద్రం అధికారిక సమాచారానికి, విద్యా విధానాలలో హిందీ వినియోగాన్ని ప్రోత్సహించడానికి చేస్తున్న ప్రయత్నాలు మళ్లీ వివాదానికి కారణ మయ్యాయి. 2025 జూన్‌లో మహారాష్ట్రలో హిందీని మూడో భాషగా తప్పనిసరి చేయాలనే సర్క్యులర్‌ను ప్రతి పక్షాల నిరసనల నేపథ్యంలో వెనక్కి తీసుకోవలసి వచ్చింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ హిందీ ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ దక్షిణాది రాష్ట్రాలను ఏకం చేయ డానికి ప్రయత్నిస్తున్నారు. కర్ణాటకలోనూ కన్నడ ప్రైడ్ పేరుతో హిందీ వ్యతిరేక ఉద్యమాలు మొదలయ్యాయి. ఈ రాష్ట్రాలన్నీ ద్విభాషా విధానాన్ని డిమాండ్ చేస్తున్నాయి. కర్ణాటక అయితే వ్యాపార సైన్ బోర్డుల్లో 60% కన్నడ పదాలు వాడాలని రాష్ట్ర ప్రభుత్వం బిల్లును కూడా ఆమోదించింది. అజయ్ దేవగన్, కిచ్చా సుదీప్ మధ్య జరిగిన ట్విట్టర్ వాగ్వాదం కూడా ఈ భాషా వివాదానికి జాతీయ స్థాయిలో రాజకీయ రంగు పులిమింది.

ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం!

ప్రాంతీయ భాషలు లేవు..

ఇలాంటి పరిస్థితుల్లో, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ముఖ్య అధికార ప్రతినిధి సునీల్ అంబేకర్ "దేశంలోని భాషలన్నీ జాతీయ భాషలే" అని ప్రకటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. భాషా వివాదాలలో తరచుగా ఆర్ఎస్ఎస్‌ను లక్ష్యంగా చేసుకుని విమర్శలు ఎదురవుతున్న సమయంలో భారతదేశంలో హిందీకే కాకుండా, ప్రతీ భాషకూ సమాన ప్రాధాన్యత ఉందని, ప్రాంతీయ భాషలు అంటూ లేవని ఆర్ఎస్ఎస్ స్పష్టం చేసింది. ఈ ప్రకటన భాషా ఐక్యతకు కొత్త ఆశాజనకమైన కోణాన్ని అందించింది. ఇది ఆర్ఎస్ఎస్ సాంస్కృతిక జాతీయ వాదం సిద్ధాంతానికి కూడా అనుగుణంగా ఉంది. మాతృభాషలో విద్య బోధిస్తే పిల్లలు ఆ విషయాలను సులభంగా అర్థం చేసు కోవడానికి, సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచన మెరుగుపడటానికి, నేర్చుకునే ప్రక్రియకు సమర్థవంతంగా ఉండటానికి సహాయపడుతుంది. చిన్నతనం నుంచే ఇతర భాషలను బలవంతంగా రుద్దడం వల్ల పిల్లలపై అనవసరమైన మానసిక భారం పడుతుందని భాషా శాస్త్రజ్ఞులు, విద్యావేత్తలు వాదిస్తున్నారు. మాతృ భాష విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది. వారి సాంస్కృతిక మూలాలతో అనుసంధానాన్ని బలపరుస్తుంది.

బీసీలకు బీఆర్ఎస్ పార్టీ చేసిన ద్రోహాలు..

బహుభాషావాదం భారతదేశానికి బలం!


భాషా వైవిధ్యం భారతదేశానికి నిజమైన బలం. ఇది దేశంలోని గొప్ప వారసత్వంలో ఒకటి. భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ 22 భాషలకు అధికారిక గుర్తింపు ఇచ్చింది. 1956 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా అనేక రాష్ట్రాలు భాషల ప్రాతిపదికన తిరిగి ఏర్పాటు చేయ బడ్డాయి. ఇది ప్రజలకు స్వభాషలో పరిపాలనను అందించి, వారి సాంస్కృతిక గుర్తింపును పరిరక్షించడానికి దోహద పడింది. ఈ రాష్ట్రాల ఏర్పాటు జాతీయ ఐక్యతను బలోపేతం చేసి, ప్రజాస్వామ్యాన్ని శక్తివంతం చేసింది. 1971లో పాకిస్తాన్ నుండి బంగ్లాదేశ్ భాషా ప్రాతిపదికన విడిపోవడం వంటి చారిత్రక సంఘటనలు భాషా గుర్తింపునకు ప్రజలు ఎంత ప్రాముఖ్యత ఇస్తారో స్పష్టం చేస్తాయి. అందుకే అన్ని భారతీయ భాషలకు సమాన ప్రాముఖ్యత ఇవ్వడం ద్వారా, దేశ సమగ్రత, ఐక్యతను పెంపొందించవచ్చు. ఇది భాషా సామరస్యానికి, దేశ నిర్మాణానికి తోడ్పడుతుంది. వివిధ భాషల ప్రజలు తమ భాషకు గుర్తింపు, గౌరవం లభించి నప్పుడు, వారు దేశంలో తమకు చోటు ఉందని, సమాన భాగస్వామ్యం ఉందని భావిస్తారు.

# సింగరేణి రికార్డు లాభాలు



సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకెళుతున్నది. అద్భుతమైన ప్రదర్శనను కనబరుస్తూ ఈ ఏడాది మొదటి అర్ధభాగంలోనే అధనంగా వెయ్యికోట్లకు పైగా లాభాలు గడించినట్టు సింగరేణి సంస్థ సీఎండీ ఎన్ బలరాం తెలిపారు. ఏప్రిల్ నుంచి అక్టోబర్ మధ్యకాలానికిగాను పన్ను చెల్లింపులకు ముందు రూ. 4 వేల కోట్ల స్థూల లాభాన్ని ఆర్జించినట్టు పేర్కొన్నారు. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.2,932 కోట్లతో పోలిస్తే 36 శాతం అధికమని చెప్పారు. అలాగే గడిచిన ఆరు నెలల్లో బొగ్గు అమ్మకాల ద్వారా రూ.17,152 కోట్లు, విద్యుత్తు విక్రయాల ద్వారా రూ.2,286 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు.

## నిన్నటి వరకు ఆ కంపెనీలో నెల జీతగాళ్లు- నేటి నుంచి కోటీశ్వరులు- ఎలా అంటే?




దలాల్ స్ట్రీట్?లో స్విగ్గీ గ్రాండ్ ఎంట్రీ - ఏకంగా 500 మందిని కోటీశ్వరులను చేసిన ప్రముఖ ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ సంస్థ స్విగ్గీ దలాల్ స్ట్రీట్?లో గ్రాండ్?గా ఎంట్రీ ఇచ్చింది. అంతేకాదు దాదాపు 500 మంది స్విగ్గీ ఉద్యోగులను ఏకంగా కోటీశ్వరులను చేసింది. ఇలా కరోడ్ పతి అయిన వారిలో ప్రస్తుతం స్విగ్గీలో పనిచేస్తున్న ఉద్యోగులతోపాటు, మాజీలు కూడా ఉన్నారు. స్విగ్గీ తమ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా 'ఎంప్లాయీస్? స్టాక్ ఆప్షన్ ప్లాన్?' తీసుకువచ్చింది. దీని మొత్తం విలువ రూ.9,000 కోట్లుగా ఉంది. దీనిలో స్విగ్గీలో పనిచేస్తున్న దాదాపు 5000 మంది సిబ్బందికి వాటాలు ఉన్నాయి. స్విగ్గీ ఐపీఓ ఇష్యూ ధర రూ.371 - రూ.390గా ఉంది. కానీ బుధవారం ఎన్?ఎస్?ఈలో స్విగ్గీ షేర్లు ఇష్యూ ధర రూ.390 కంటే, దాదాపు 8 శాతం ప్రీమియంతో లిస్ట్ అయ్యాయి. అంటే సిగ్గీ షేర్లు మార్కెట్లో రూ.420 వద్ద లిస్ట్ అయ్యాయి. అలాగే బీఎస్?ఈలో స్విగ్గీ ఇష్యూ ధర కంటే 5.64 శాతం ఎగబాకి రూ.412 వద్ద లిస్ట్ అయ్యింది. తరువాత ఆ లాభం 7.67 శాతం పెరిగి రూ.419.95కు చేరింది. దీనితో తమ ఉద్యోగుల షేర్లు విలువ అమాంతం పెరిగింది. దీనితో దాదాపు 500 మంది ఉద్యోగుల దగ్గర ఉన్న షేర్ల విలువ రూ.2 కోట్ల వరకు పెరిగింది. అంతేకాదు ఈ బంపర్ లిస్టింగ్? ద్వారా 5000 మంది స్విగ్గీ ఉద్యోగుల వద్ద షేర్ల విలువ ఏకంగా రూ.9,000 కోట్లకు పెరిగింది.

### ఐపీఓ డీటైల్స్ ఇవే!


స్విగ్గీ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ నవంబర్ 8న ముగిసింది. షేర్ ధరల శ్రేణిని రూ.371-390గా కంపెనీ నిర్ణయించింది. ఇందులో తాజా షేర్ల జారీ ద్వారా రూ.4,499 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.6,828 కోట్లు సమీకరించింది. వాస్తవానికి రూ.11,327 కోట్ల విలువైన ఈ ఐపీఓ మొత్తం 3.599 రెట్ల వరకు సబ్‌స్క్రిప్షన్ పొందింది. 16 కోట్ల షేర్లకు గానూ 57.53 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 6.02 రెట్లు సబ్‌స్క్రైబ్ అవ్వగా, రిటైల్ ఇన్వెస్టర్లు 1.14 రెట్ల వరకు సబ్‌స్క్రైబ్? చేశారు. ఇక నాన్ ఇన్‌స్టిట్యూషనల్ కోటా 41 శాతం మాత్రమే సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. కాగా స్విగ్గీ ఇప్పటికే రూ.5,085 కోట్లను యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి సమీకరించింది. స్విగ్గీ ఈ ఇష్యూ ద్వారా వచ్చిన ఆదాయాన్ని టెక్నాలజీ, క్లౌడ్? ఇన్?ఫ్రాస్ట్రక్చర్?లో పెట్టుబడులకు, బ్రాండ్ మార్కెటింగ్?, బిజినెస్ ప్రమోషన్ సహా రుణ చెల్లింపులకు ఉపయోగించనుంది.

## హెూండా థర్డ్ జనరేషన్ అమేజ్?లో అదిరిపోయే ఫీచర్స్! తెలిస్తే షాకవ్వాల్సిందే! లాంఛ్ ఎప్పుడంటే?




భారత్ మార్కెట్లోకి హెూండా అమేజ్? థర్డ్ జనరేషన్! ఫీచర్స్, స్పెసిఫికేషన్స్ ఇవే! ప్రముఖ కార్ల తయారీ సంస్థ హెూండా భారత్ మార్కెట్లోకి థర్డ్ జనరేషన్ అమేజ్ కారును లాంఛ్? చేసేందుకు ఇప్పటికే ముహూర్తం ఖరారు చేసింది. థాయిలాండ్?లోని హెూండా ఆర్ అండ్ డీ ఆసియా పసిఫిక్ సెంటర్‌లో డిజైన్ చేసిన 2024 అమేజ్ కారును డిసెంబర్ 4న మార్కెట్?లోకి విడుదల చేయనుంది. అయితే కొత్త జెనరేషన్? కారులో హెూండా పలుమార్పులు చేసినట్లు, ముఖ్యంగా అధునాతన ఫీచర్స్?ను పొందుపరిచినట్లు సమాచారం. అవేంటంటే? థర్డ్ జనరేషన్ హెూండా అమేజ్ మోడల్?లో ఎల్ఈడీ హెడ్ లైట్లతోపాటు రీ డిజైన్డ్ గ్రిల్?, జడ్-షేప్డ్ ఎల్ఈడీ టెయిల్ లైట్స్, న్యూ అల్లాయ్ వీల్స్, రీ డిజైన్డ్ డాష్ బోర్డ్, స్లీక్ ఎయిర్ వెంట్స్, న్యూ ఫ్రీ స్టాండింగ్ టచ్ స్క్రీన్? ఇన్ఫోటైన్?మెంట్ సిస్టమ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, వైర్ లెస్ ఛార్జర్, క్రూయిజ్ కంట్రోల్?తోపాటు సేఫ్టీ కోసం సిక్స్ ఎయిర్ బ్యాగ్స్ ఉంటాయని తెలుస్తోంది. హెూండా అమేజ్ కారు 1.2 లీటర్ల 4 సిలిండర్ ఎస్ఓహెచ్?సీ ఐ-వీటెక్ పెట్రోల్ ఇంజిన్ (90 పీఎస్ పవర్?, 110 ఎన్ఎం టార్క్)తో అందుబాటులోకి రాబోతుందని సమాచారం. ఈ కారులో 360-డిగ్రీ సరౌండ్ వ్యూ కెమెరా? ఉంటుందని తెలుస్తోంది. కారు క్యాబిన్ నలుపు, లేత గోధుమరంగు రంగులో, సీట్స్? ఇంటీరియర్ థీమ్‌కు అనుగుణంగా ఉంటాయని సమాచారం. పాత మోడల్ హెూండా అమేజ్ కారు ధర రూ.7.19 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి రూ.9.95 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు ఉంది. న్యూ హెూండా అమేజ్ ధర బహుశా రూ.7.25 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.10.10 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు పలుకుతుందని అంచనా. హెూండా తన ఫస్ట్ జనరేషన్ అమేజ్ కారును 2013లో, సెకండ్ జనరేషన్?ను 2018లో మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఇప్పుడు తీసుకొస్తున్న థర్ట్ జనరేషన్? అమేజ్? మోడల్? - మారుతి సుజుకి న్యూ డిజైర్, హ్యుందాయ్ ఆరా, టాటా టిగోర్ మోడల్ కార్లతో కచ్చితంగా పోటీ పడే అవకాశం ఉంది.

## కాస్త ఊరట! ఉల్లి ధరల మంటకు కేంద్రం బ్రేకులు!



మండుతున్న ఉల్లి ధరలు - తగ్గిన టమాటా రేట్లు - స్థిరంగా బంగాళాదుంప ధరలు దేశంలో ఉల్లి ధరలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో, రేట్లను స్థిరీకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. బఫర్ స్టాక్స్? నుంచి రిటైల్ మార్కెట్లోకి ఉల్లిని వీలైనంత ఎక్కువగా సరఫరా చేయాలని నిర్ణయించినట్లు మంగళవారం తెలిపింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, దేశ రాజధాని నగరం దిల్లో ఉల్లిపాయల రిటైల్ ధర కిలో రూ.67 ఉండగా, అఖిల భారత సగటు రిటైల్ ధర కిలోకు రూ.58గా ఉంది. పండుగ సీజన్? కావడం, మండీలు మూసివేసి ఉండడం వల్ల గత 2,3 రోజులుగా మార్కెట్లోకి ఉల్లి సరఫరా బాగా తగ్గింది. దీనితో డిమాండ్ పెరిగి ఉల్లి ధరలు కూడా బాగా పెరిగాయి. అందుకే సామాన్య వినియోగదారులపై ఎలాంటి ప్రభావం పడకుండా చూసేందుకు ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఈ ఉల్లి ధరలను స్థిరీకరించడానికి, బఫర్? స్టాక్స్? నుంచి రిటైల్ మార్కెట్లోకి ఉల్లి నిల్వలను భారీ మొత్తంలో సరఫరా చేయనున్నట్లు పేర్కొంది. రైలు, రోడ్డు రవాణా మార్గాల ద్వారా ఎన్?సీసీఎఫ్? ఈ ఉల్లి నిల్వలను దేశం నలుమూలలకు సరఫరా చేయనుంది. ఇక పంజాబ్?, హరిణాయా, చండీగఢ్?, హిమాచల్?, జమ్మూకశ్మీర్?, దిల్లీ మొదలైన ప్రాంతాల అవసరాలను తీర్చడానికి సోనిపట్?లోని కోల్డ్ స్టోరేజ్ నుంచి ఉల్లిపాయలను సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**బఫర్ స్టాక్?**

ఈ ఏడాది రబీ సీజన్?లో ప్రభుత్వం 4.7 లక్షల టన్నుల ఉల్లిపాయలను సేకరించి బఫర్ స్టాక్?గా ఉంచింది. సెప్టెంబర్? 5 నుంచి కిలో రూ.35కు చొప్పున రిటైల్ విక్రయాల కోసం పంపిణీ చేస్తోంది. ఇప్పటి వరకు బఫర్?లో ఉన్న 1.50 లక్షల టన్నుల ఉల్లిపాయనలు నాసిక్? సహా ఇతర ప్రాంతాలకు ట్రక్కుల ద్వారా పంపించారు. వ్యవసాయ శాఖ అంచనాల ప్రకారం, ఈ ఏడాది ఖరీఫ్? సీజన్.

# డొనాల్డ్ ట్రంప్ విజయం గోల్డ్ మార్కెట్ పతనం!

**గోల్డ్‌కు ట్రంప్ గుబులు**
**దేశీయ విపణిలో క్రమేణా క్షీణిస్తున్న ధరలు**
**గత 10 రోజుల్లో తులం రూ.5,350 తగ్గుదల**
**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపుతో మార్కెట్ రివర్స్‌గేర్**



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం.. గోల్డ్ మార్కెట్ పతనానికి దారితీస్తున్నది. ఈ నెల 4న ట్రంప్ గెలిచినట్టు అధికారికంగా వెల్లడైన విషయం తెలిసిందే. అయితే అప్పట్నుంచి ఇప్పటిదాకా దేశీయ విపణిలో 10 గ్రాముల 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) బంగారం ధర రూ.5,350 (6.5 శాతం) పడిపోవడం గమనార్హం. డాలర్ ఇండెక్స్ (డీఎక్స్‌వై) అంతకంతకూ బలపడుతుండటం.. బులియన్ మార్కెట్‌ను బేరిష్ ట్రెండ్‌లోకి నెడుతున్నది. ప్రస్తుతం తులం రూ.77వేల దరిదాపుల్లో ఉన్నది. గత నెలాఖరున మునుపెన్నడూ లేనివిధంగా రూ.82,400 పలికిన సంగతి విదితమే. హైదరాబాద్‌లో తులం 22 క్యారెట్ రేటు రూ.70వేలకు పడిపోయింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివరిదాకా డౌన్‌ట్రెండ్ కొనసాగవచ్చన్న అంచనాలే వినిపిస్తున్నాయి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టాక, పాలసీ నిర్ణయాలు వచ్చేదాకా గోల్డ్ రేట్ కరెక్షన్ ఉంటుందంటున్నారు.

### ఎందుకింత ఒత్తిడి?

గత 10 రోజులుగా బంగారం ధరలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. బహిరంగ మార్కెట్‌తోపాటు కమోడిటీ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లోనూ ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. గతంలో అమెరికా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ట్రంప్ విధానాలను గమనిస్తే.. ఆ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు చేపట్టారు. అమెరికాకు చైనా నుంచి వచ్చే వస్తూత్పత్తులపై అధిక సుంకాలు విధించడం, వీసా విధానాన్ని కఠినతరం చేయడం వంటివి వీటిలో ఉన్నాయి. మళ్లీ జనవరి నుంచి ఆయనే అధ్యక్షుడిగా రానుండటంతో అమెరికా ఎకానమీపై ముఖ్యంగా ఆ దేశ కరెన్సీ డాలర్‌కు ఎక్కడలేని డిమాండ్‌ను తెచ్చిపెడుతున్నది. దీంతో పెట్టుబడులన్నీ స్టాక్స్, బాండ్ల మార్కెట్ వైపు వెళ్లిపోతున్నాయి. ఫలితంగా పసిడికి ఆదరణ తగ్గి ధరల క్షీణత చోటుచేసుకుంటున్నది.

### ప్రభావితాంశాలివే..బిట్‌కాయిన్

బిట్‌కాయిన్‌పట్ల మదుపరులు చూపిస్తున్న అమితాసక్తి కూడా గోల్డ్ మార్కెట్ క్రాష్‌కు దారితీస్తున్నది. ఈ వర్చువల్ కరెన్సీకి అమెరికా మద్దతు ఉండబోతుందన్న అంచనాలే ఇందుకు కారణం. ఈ క్రమంలోనే తరలివస్తున్న పెట్టుబడులతో మళ్లీ ఆల్‌టైమ్ హైల్లో కి బిట్‌కాయిన్ విలువ వెళ్లింది. ప్రస్తుతం విలువ 89వేల డాలర్లపైనే పలుకుతున్నది.

### ఈక్విటీ మార్కెట్లు

స్టాక్ మార్కెట్లలో నష్టాలను, ఒడిదొడుకులను తట్టుకొనేందుకు ఇన్వెస్టర్లు ఎంచుకొనే సురక్షిత పెట్టుబడి మార్గమే బంగారం. అయితే ప్రస్తుతం మారిన ట్రెండ్‌తో ఇన్నాళ్లూ పెట్టిన పెట్టుబడులను గోల్డ్ మార్కెట్ నుంచి మదుపరులు వెనక్కి తీసుకుంటున్నారు. రిస్క్ ఎక్కువగా ఉన్నా ఈక్విటీల్లోనే ఇన్వెస్ట్ చేసేందుకు సిద్ధమైపోతున్నారు. ఈటీఎఫ్‌ల నుంచి తరలిపోతున్న నిధులే ఇందుకు నిదర్శనం.

### ఉద్రిక్తతలు తగ్గుతాయని..

యూరప్‌తోపాటు పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతాయన్న అంచనాలు కూడా పసిడి ధరల్ని కిందకు లాగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైతే రాజకీయ, భౌగోళిక పరిస్థితుల్లో మార్పు ఉంటుందన్న విశ్వాసం మెజారిటీ మదుపరుల్లో కనిపిస్తున్నది.

### డాలర్ ఇండెక్స్...

ట్రంప్ గెలుపుతో ప్రపంచ కరెన్సీగా పేరున్న అమెరికా డాలర్లకు భారీగా డిమాండ్ వచ్చిపడింది. ఈ క్రమంలోనే డాలర్ ఇండెక్స్ పరుగులు పెడుతున్నది. దేశీయ మార్కెట్ నుంచి గతకొద్ది రోజులుగా తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం అమెరికన్ మార్కెట్లలోకే చేరుతున్నాయి.

### గ్లోబల్ మార్కెట్‌లో..

అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పసిడి ధరలు నేలచూపుల్నే చూస్తున్నాయి. ఔన్సు గోల్డ్ విలువ రికార్డు స్థాయిల నుంచి దిగజారింది. కామెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో 2,557.40 డాలర్లు పలికింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గిస్తుండటం కూడా పుత్తడి మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నది.

# మీ హెూమ్ రెనోవేషన్? కోసం లోన్? కావాలా? ఇలా చేస్తే చాలు - తక్కువ వడ్డీతో రుణం గ్యారెంటీ



మీ పాత ఇంటిని రినోవేషన్ చేయించాలా? ఇందుకోసం బ్యాంక్? లోన్ కావాలా? ఈ సింపుల్ టిప్స్ మీ కోసమే! చాలా మంది తమ పాత ఇంటిని సరికొత్తగా తీర్చిదిద్దుకోవాలని అనుకుంటారు. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో అది అంత ఈజీ వ్యవహారం కాదు. హెూమ్ రెనోవేషన్?కు చాలా పెద్దమొత్తంలో డబ్బులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం హెూం రినోవేషన్ లోన్‌ను తీసుకుంటే బెటర్. ఈ లోన్‌ను తీసుకునేటప్పుడు పరిగణనలోకి తీసుకోవాల్సిన అంశాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### ఇంటి విలువకు రెక్కలు

కొత్త ఇంటిని నిర్మించడానికి, పాత ఇంటికి రినోవేషన్ చేయించడానికి మధ్య చాలా తేడా ఉంది. కొత్త ఇల్లు కట్టడానికి ఎంత ఖర్చవుతుందో మనం ముందే అంచనా వేయొచ్చు. కానీ పాత ఇంటి పునరుద్ధరణ ఖర్చును ముందే అంచనా వేయలేం. పాత ఇంటి అసలు నిర్మాణం దెబ్బతినకుండా దాన్ని జాగ్రత్తగా పునరుద్ధరించాల్సి ఉంటుంది. రిస్క్ తీసుకొని మనం పాత ఇంటిని పునరుద్ధరిస్తే, కచ్చితంగా దాని మార్కెట్ విలువ పెరుగుతుంది. అందుకే హెూం రినోవేషన్ వల్ల ఆ ఇంటి యజమానులకు లాభమే తప్ప నష్టం కలగదు.

### మరమ్మతు ఖర్చులకు చెల్లు

ఇంటిని రినోవేషన్ చేయిస్తే యజమానికి ప్రతి సంవత్సరం చాలా మరమ్మతు ఖర్చులు మిగిలిపోతాయి. పాత ఇంటికి పదేపదే మరమ్మతులు చేయించాల్సి వస్తుంటే, తప్పకుండా హెూం రినోవేషన్‌కు మొగ్గుచూపడం బెటర్. రినోవేషన్ చేయించే క్రమంలో ఇంటిలో వాస్తుపరమైన మార్పులు చేసుకోవచ్చు. అదనంగా గదులు నిర్మించుకోవచ్చు. కొత్త అవసరాలకు అనుగుణంగా ఇంట్లో మార్పులు చేయొచ్చు. ఇవన్నీ కలిసి రినోవేషన్ తర్వాత ఇంటి విలువను పెంచుతాయి.

### వడ్డీరేటు, రీపేమెంట్

ఇంటి రినోవేషన్ లోన్‌ను బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకోవచ్చు. సాధారణ హెూం లోన్ వడ్డీ రేట్లే ఈ లోన్‌కు కూడా వర్తిస్తాయి. ఫ్లోటింగ్ వడ్డీరేటు లేదా నిర్దిష్ట కాల స్థిర వడ్డీరేటుల్లో ఏదైనా ఒకదాన్ని మనం ఎంపిక చేసుకోవాలి. ఇంటి ప్రస్తుత మార్కెట్ ధరపై ప్రతిపాదిత సీలింగ్‌కు లోబడి రినోవేషన్ వ్యయ అంచనాలో 100 శాతం దాకా లోన్ చేస్తారు. క్రెడిట్ స్కోరు బాగా ఉన్నవారికి వడ్డీరేటు తక్కువగా ఉంటుంది. మెటీరియల్స్, లేబర్ ఖర్చులు, కాంట్రాక్టర్ ఫీజుల వంటి రినోవేషన్ ఖర్చుల కోసం ఈ ఫండ్స్‌ను వాడాలి. ఈ లోన్ రీపేమెంట్ రూల్స్ సరళతరంగానే ఉంటాయి. హెూం రినోవేషన్ లోన్‌కు వ్యక్తిగతంగా లేదా ఉమ్మడిగా కూడా దరఖాస్తు చేయొచ్చు. లోన్ కాలవ్యవధి 15 సంవత్సరాల వరకు ఉంటుంది. రుణం తీసుకునే సమయంలో మీ వయసు, ఇంటి వయసు, మీ ఆదాయం మొదలైన వాటి ఆధారంగా రుణ కాలవ్యవధిని నిర్ణయిస్తారు.

### ఆర్థిక పరిస్థితిపై అంచనాకు వచ్చాకే

మీ ఆర్థిక పరిస్థితి, అవసరాలకు సరిపోయేలా ఉండే హెూం రినోవేషన్ లోన్‌ను ఎంచుకోవాలి. ప్రతినెలా ఎంతమేర ఈఎంఐ చెల్లించగలరు? అనే దానిపై మీకు స్పష్టమైన అంచనా ఉండాలి. హెూం రినోవేషన్ కోసం వాడే మెటీరియల్స్, పనివాళ్ల ఖర్చులకు ఎంత డబ్బులు అవసరం అవుతాయనే దానిపైనా ముందస్తు ఎస్టిమేషన్‌ను రూపొందించుకోవాలి. స్థానిక సంస్థల అనుమతులు, అత్యవసర ఖర్చులు వంటి అన్ని ఖర్చులను కలుపుకొని లెక్కలు వేసుకోవాలి. ఇవన్నీ చూసుకున్న తర్వాతే హెూం రినోవేషన్ లోన్ కోసం బ్యాంకుకు వెళితే బెటర్. తొందరపాటులో లోన్ తీసుకొని తర్వాత కట్టలేకపోతే ఇబ్బందుల్లో పడతారు. ఈ లోన్‌కు సంబంధించిన వడ్డీ కాంపోనెంట్‌పై సెక్షన్ 24 కింద సంవత్సరానికి రూ.30 వేల వరకు పన్ను ప్రయోజనం లభిస్తుంది.

### పర్సనల్ లోన్

ఇంటి రినోవేషన్ కోసం మనం బ్యాంకు నుంచి పర్సనల్ లోన్ తీసుకోవచ్చు. మంచి క్రెడిట్ స్కోరు ఉన్నవారికి ఈ లోన్‌ను పూచీకత్తు లేకుండానే ఇస్తారు. కొన్ని బ్యాంకులు రూ.25 లక్షల దాకా పర్సనల్ లోన్ ఇస్తాయి. హెూం రినోవేషన్ లోన్‌తో పోలిస్తే పర్సనల్ లోన్‌లో వడ్డీ రేటు ఎక్కువ. లోన్ రీపేమెంట్ కాల వ్యవధి ఐదేళ్లలోపు ఉంటుంది. ఎక్కువ విలువగల షేర్లు/మ్యూచువల్ ఫండ్లు కలిగి ఉన్నవారు వాటిపైనా లోన్ తీసుకోవచ్చు.


### టాప్-అప్ లోన్

ఇప్పటికే హెూం లోన్ ఉన్నవారు ఇంటి రినోవేషన్‌ను చేయదలిస్తే టాప్-అప్ లోన్ కోసం అప్లై చేయొచ్చు. టాప్-అప్ లోన్‌లో భాగంగా మీ ప్రస్తుత హెూం లోన్ అమౌంటుకు మించి అదనపు నిధులను తీసుకోవచ్చు.ఈ ఫండ్స్‌ను హెూం రినోవేషన్ సహా వివిధ పనుల కోసం వాడుకోవచ్చు. లోన్ అగ్రిమెంటుపై సంతకం చేసే ముందు నిబంధనలను పూర్తిగా చదువుకోవాలి. వడ్డీ రేట్లు, రీపేమెంట్ షెడ్యూల్, ముందస్తు చెల్లింపు జరిమానాలు, ఏవైనా అదనపు ఛార్జీల సమాచారాన్ని తెలుసుకోవాలి.

### ఈ డాక్యుమెంట్స్ తప్పనిసరి

హెూం రినోవేషన్ లోన్‌కు అప్లై చేయాలంటే కొన్ని డాక్యుమెంట్స్ తప్పనిసరి. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పత్రం, ఆదాయ రుజువు, ఆస్తి టైటిల్ డీడ్, గత ఆరు నెలల బ్యాంకు స్టేట్‌మెంట్, పునరుద్ధరణ పనికి సంబంధించిన ఇంజనీర్? అంచనాకు సంబంధించిన ప్రాథమిక డాక్యుమెంట్స్ సిద్ధం చేసుకోవాలి. ఇప్పటికే హెూం లోన్ తీసుకున్న వాళ్లకు ఈ డాక్యుమెంటేషన్ ప్రక్రియ చాలా ఈజీగా అయిపోతుంది. కొన్ని బ్యాంకులు పే స్లిప్ కూడా అడగవు. ఇంటి యజమాని ఇచ్చిన అంగీకార లేఖ సరిపోతుంది. స్వయం ఉపాధి పొందేవారు రుణాన్ని తిరిగి చెల్లించగలరని నిరూపించడానికి ఆదాయ రుజువులను చూపించాలి.

# వరుసగా ఐదో రోజు భారీ నష్టాలు సెన్సెక్స్? 984 పాయింట్స్ డౌన్?



23,600కు పడిపోయిన నిఫ్టీ భారీగా నష్టపోయిన ఆటో, బ్యాంకింగ్?, ఫైనాన్సింగ్ స్టాక్స్? దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదో రోజు భారీ నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు రావడం, విదేశీ సంస్థాగత పెట్టుబడులు భారీగా తరలివెళ్తుండడమే ఇందుకు కారణం. వీటికి తోడు అక్టోబర్?లో వినియోగ ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 6.21 శాతానికి పెరగడం కూడా మదుపరుల సెంటిమెంట్?ను దెబ్బతీసింది. బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ సెన్సెక్స్? 984 పాయింట్లు నష్టపోయి 77,690 వద్ద స్థిరపడింది. జాతీయ స్టాక్ ఎక్స్ఛేంజీ సూచీ నిఫ్టీ 324 పాయింట్లు కోల్పోయి 23,559 వద్ద ముగిసింది. లాభపడిన షేర్లు : టాటా మోటార్స్?, ఎన్?టీపీసీ, ఏసియన్ పెయింట్స్?, ఇన్ఫోసిస్? నష్టపోయిన షేర్లు : టాటా స్టీల్?, ఎం అండ్ ఎం, అదానీ పోర్ట్స్?, హెచ్?డీఎఫ్?సీ బ్యాంక్?, ఎస్?బీఐ, ఇండస్?ఇండ్? బ్యాంక్, కోటక్ బ్యాంక్?, యాక్సిస్ బ్యాంక్?, రిలయన్స్?, పవర్?గ్రిడ్?, టీసీఎస్

### విదేశీ పెట్టుబడులు

స్టాక్ ఎక్స్ఛేంజ్ డేటా ప్రకారం, మంగళవారం విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఏకంగా రూ.3,024.31 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను అమ్మేశారు.

### గ్లోబల్ మార్కెట్స్?

బుధవారం ఏసియన్ మార్కెట్లలో సియోల్?, టోక్యో, హాంకాంగ్ నష్టాలతో ముగియగా, షాంఘై లాభాలతో స్థిరపడింది. ప్రస్తుతం యూరోపియన్ మార్కెట్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. మంగళవారం యూఎస్ మార్కెట్లు నష్టాలతో ముగిసిన విషయం తెలిసిందే.

### రూపాయి విలువ

అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి విలువ ఒక్క పైసా పెరిగింది. ప్రస్తుతం డాలర్?తో పోల్చితే రూపాయి మారకం విలువ రూ.84.38గా ఉంది.

### ముడిచమురు ధరలు

అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు 0.93 శాతం మేర పెరిగాయి. ప్రస్తుతం బ్యారెల్ క్రూడ్ ఆయిల్ ధర 72.56 డాలర్లుగా ఉంది.

### పెట్రోల్, డీజిల్?? ధరలు

తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలో పెట్రోల్?, డీజిల్? ధరలు స్థిరంగా ఉన్నాయి. హైదరాబాద్?లో లీటర్ పెట్రోల్? ధర రూ.107.39గా ఉంది. డీజిల్? ధర రూ.95.63గా ఉంది. విశాఖపట్నం?లో లీటర్ పెట్రోల్? ధర రూ.108.27గా ఉంది. డీజిల్? ధర రూ.96.16గా ఉంది. దిల్లీలో లీటర్? పెట్రోల్? ధర రూ.94.76గా ఉంటే, డీజిల్? ధర రూ.87.66గా ఉంది.

# గురి మిస్సవొద్దు గురూ!







అది ఓ పూర్వ విద్యార్థుల సమావేశం. కాలేజి వదిలిన ఇరవై ఏళ్లకు వాళ్లందరూ ఒకచోటుకు చేరుకోగలిగారు. వాట్సాప్ గ్రూపుల్లోనో, ఒకే ఊళ్లో ఉండటం వల్లనో కొందరు తరచూ కలుసుకుంటున్నా%ౌ% అందరూ కలిసి కబుర్లు కలబోసుకున్న సందర్భం అదే! నువ్వేం చేస్తున్నావంటే.. నువ్వేం చేస్తున్నావనే పలకరింపులతో సమావేశం మొదలైంది. ఆశ్చర్యం! అప్పట్లో చాలా ప్రతిభావంతులైన కొంతమంది కెరీర్లో వెనకబడి, ఉద్యోగాలకు ఇబ్బందిపడటం కనిపించింది. అరకొరగా స్థిరపడతారనుకున్న మరికొందరు అద్భుతంగా రాణిస్తున్నారు. దీనికి విధి, పరిస్థితులు, దురదృష్టం లాంటి కారణాలు చెప్పుకోవచ్చు. కానీ, కొన్ని విషయాల్లో మన అలసత్వం, చిన్నవే కదా అనుకునే బలహీనతలే జీవితాన్ని శాసిస్తాయి. వాటిని కూడా మనం సరిచేసుకోవచ్చు. కానీ, మన పనితీరును, జీవితాన్ని మెరుగుపరుస్తాయనే భ్రమలో కొన్ని తప్పులు చేస్తుంటాం. అవి తప్పు కాదన్న విషయమే గ్రహించం కాబట్టి%ౌ% సరిదిద్దుకునే ప్రయత్నమే జరగదు. అలాంటి కొన్ని అంశాల గురించి మాట్లాడుకునే ప్రయత్నమిది. చెట్టు మీద పక్షి కన్నును మాత్రమే చూసి బాణం గురిపెట్టిన అర్జునుడికి ఆ రోజున ఏ పరధ్యానాలూ లేకపోవచ్చు. కానీ, కాలం మారింది. అరచేతిలో వైకుంఠంలా తోచే మొబైల్ ఫోన్ దగ్గర నుంచీ నట్టింట తాండవమాడే ఓటీటీ వరకూ అన్నీ మన దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేసేవే. మరోవైపు లక్ష్యాల తీరు కూడా మారిపోయింది. ఒక ప్రభుత్వ ఉద్యోగమో, ఓ సొంత ఇల్లో మాత్రమే ఇప్పటి గురికి సరిపోవడం లేదు. ఖండాలు దాటి వెళ్లాలి, గజాల కొలతల్ని మించిన భవనాలు కొనాలి, అంతులేని ఎత్తులకు ఎదగాలి. అందుకోసం మరింతగా ప్రయత్నించాలి. కాలాన్నీ, డబ్బునూ, ప్రతిభనూ మరింత జాగ్రత్తగా వినియోగించుకోవాలి. ఆ నేపథ్యంలో మరికొన్ని జాగ్రత్తలు తీసుకుంటే కెరీరే కాదు జీవితమే పరిపూర్ణంగా మారుతుంది.

## మల్టి టాస్కింగ్- ఒకేసారి ఎక్కువ తప్పులు

ఉన్న సమయం తక్కువ. సాధించాల్సింది కొండంత. అందుకే అందరూ మల్టి టాస్కింగ్ మీద దృష్టి పెడుతున్నారు. కోడింగ్ చేస్తూనే ఆఫీస్ కాల్, ప్రాజెక్ట్ గురించి సమాచారం వెతుకుతూనే మెయిల్, వంట చేసుకుంటూనే జూమ్ మీటింగ్. ప్రతీ రంగంలోనూ ఈ మల్టి టాస్కింగ్ కనిపిస్తున్నది. స్టాన్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో జరిగిన ఓ పరిశోధన మల్టి టాస్కింగ్ మరింత ఒత్తిడికి దారి తీస్తుందని తేల్చింది. మల్టి టాస్కింగ్ చేస్తున్నప్పుడు అభ్యర్థుల హృదయ స్పందన పెరిగిపోవడాన్ని పరిశోధకులు గమనించారు. అంతేకాదు! ఏకాగ్రతతో చేయాల్సిన పనిని మరో పనితో జోడించినప్పుడు ఏ సమాచారం విలువైంది, ఏ విషయంలో చర్యలు తీసుకోవాలి లాంటి కీలకమైన అంశాలలో పొరపాట్లు చేస్తామట. మన స్వల్పకాలిక జ్ఞాపక శక్తి (%హ్రశీత-్వతీఎ ఎవఎశీతీఎ%) మీద తీవ్రమైన ప్రభావం చూపడమే ఇందుకు కారణం. ఉదాహరణకు ఆఫీస్ కాల్ వింటూ పనిచేసుకుంటున్నామని మనం అనుకుంటాం. కానీ, ఆ కాల్‌లో అతిముఖ్యమైన విషయం మన చేజారిపోయి, అల్పమైన సందర్భమేమో గుర్తుండిపోతుంది. ఇదే విశ్వవిద్యాలయంలో జరిగిన మరో పరిశోధన, మల్టి టాస్కింగ్ వల్ల పొరపాట్లు కూడా ఎక్కువ అవుతాయని తేల్చింది. ఇలాంటి ఎన్నో కారణాలు వల్ల%ౌ% మల్టి టాస్కింగ్ చేసేటప్పుడు మన ఉత్పాదకత కనీసం 20 శాతం తగ్గిపోతుందని ఓ అంచనా. దురదృష్టం ఏమిటంటే%ౌ% ఈ ప్రక్రియను సమర్థతకు ప్రతీకగా భావించడం. ఆ దృక్పథం సైతం ప్రతికూలమైన ఫలితాలను ఇస్తుందని చెబుతున్నారు.

## నూటికి నూరు శాతం!

ఏం చేసినా పరిపూర్ణంగా (%జూవతీటవష్%) చేయాలని చాలామందికి ఉంటుంది. వినడానికి బాగానే ఉంటుంది. అది ఓ గొప్ప లక్షణంగానూ అనిపిస్తుంది. ఇందులో నిజానిజాలు తెలుసుకోవాలని అనుకున్నారు హార్వర్డ్ బిజినెస్ స్కూల్ పరిశోధకులు. దీనికోసం ఉద్యోగాలకు సంబంధించిన ఓ 95 పరిశోధనల సారాన్ని గమనించారు. వీటన్నిటిలో వ్యక్తమైన అభిప్రాయం ఒక్కటే! ప్రతిదీ పరిపూర్ణంగా చేయాలనుకునే తత్వం, ఉద్యోగానికీ విజయాలకూ అడ్డంకిగా నిలుస్తున్నది. పైకి చూసేందుకు పరిపూర్ణవాదులు అవసరానికి మించి శ్రద్ధ కనబరుస్తున్నట్టుగా, ఎక్కువగా గంటలు పనిచేస్తున్నట్టుగా కనిపిస్తుంది. కానీ, దీర్ఘకాలంలో అది ఒత్తిడి, కుంగుబాటు లాంటి పరిస్థితులకు దారితీస్తున్నది. పని ఒక వ్యసనంగా మారిపోవడం, దానివల్ల ఒంటరితనం, అనుకున్నది నూరు శాతం సాధించలేనప్పుడు నిరాశ%ౌ% లాంటి సవాలక్ష సమస్యలు కనిపించాయి. అన్ని విషయాల్లోనూ పరిపూర్ణంగా ఉండాలనుకునే తత్వం ఓ వ్యక్తి చుట్టూ కనిపించని గోడను కట్టేస్తుంది. తినే ఆహారం దగ్గర నుంచీ తన చుట్టూ ఉన్న బంధాల వరకూ ప్రతిదీ పర్‌ఫెక్ట్‌గా ఉండాలనుకునే ప్రయత్నం నిరంతరం యుద్ధానికి దారితీస్తుంది. మరి దీన్ని నియంత్రించడం ఎలా? తేలికే! ఎక్కడ ఆగాలో స్పష్టత ఏర్పరుచుకోవడం, తప్పులు సహజమని మనకు మనం ఒప్పుకోవడం, సమస్యను ఎవరో ఒకరితో పంచుకోవడం%ౌ% ఇవేవీ కుదరకపోతే థెరపిస్టును కలవడం తప్పకుండా ఫలితాన్ని ఇస్తాయి.

## తెర చాటున

ఏదో ఊసుపోక పని మధ్యలో మొబైల్ చూస్తాం. ఓసారి అలా స్క్రీన్ కదుపుతామా%ౌ% ప్రతి 30 సెకన్లకీ ఓ కొత్త వీడియో కనిపిస్తుంది. ఏదో ఓ వైరల్ వార్త పలకరిస్తుంది. చూస్తుండగానే 30 సెకన్లు కాస్తా 30 నిమిషాలుగా మారిపోతాయి. ఉపశమనం రాదు సరికదా%ౌ% అలసట కూడా తీరదు. 77 శాతం మంది ఉద్యోగులు పని సమయంలో సోషల్ మీడియాలో మునిగిపోతున్నారని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. హార్వర్డ్ బిజినెస్ రివ్యూ ఓ ఆరున్నర వేల మంది ఉద్యోగుల మీద సోషల్ మీడియా ప్రభావాన్ని అంచనా వేసింది. 'ఊరికే ఓ వీడియో చూడండి. ఆ తర్వాత పని చేస్తారా లేకపోతే అలాంటి వీడియోనే చూస్తారా!' అనే సందర్భాన్ని సృష్టించినప్పుడు వరుస వీడియోలకే ఓటు పడటాన్ని గమనించింది. మన దేశానికే చెందిన %చీ×వీనాూచీూ% సంస్థ చేసిన మరో పరిశోధనలో%ౌ% ఒకసారి సోషల్ మీడియాలో తలదూర్చి తీస్తే, మళ్లీ పని మీద పూర్తి ఏకాగ్రత కలగడానికి ఏకంగా 23 నిమిషాలు పడుతుందని తేలింది. సోషల్ మీడియా వల్ల పనితీరే కాదు%ౌ% మానసిక, శారీరక సమస్యలు కూడా వస్తాయన్న విషయం తెలిసిందే. ఆ నష్టాల జాబితా మొదలుపెడితే ఇక అంతే ఉండదు. అందుకే సోషల్ మీడియా వ్యసనం మనకు కూడా ఉందేమో అని సరిచూసుకోవాలి. చూడకుండా ఉండలేకపోవడం, నియంత్రణ లేకపోవడం, తగ్గించే ప్రయత్నం చేస్తే చిరాకు, ఎక్కువ సమయం గడపడం లేదంటూ అబద్ధాలు చెప్పాల్సి రావడం లాంటివన్నీ ఆ వ్యసనానికి లక్షణాలే. నోటిఫికేషన్స్ తీసేయడం, కొన్ని యాప్స్ డిలిట్ చేయడం, ఆఫీసులో సాధారణ ఫోన్ వాడటం%ౌ% లాంటి ఎన్నో చర్యల ద్వారా ఈ వ్యసనం మీద నియంత్రణ సాధించవచ్చు.

## ముక్కలుగా వ్యక్తిత్వం!

మనస్తత్వశాస్త్రంలో ఫ్రాగ్మెంటేషన్ అనే మాట ఉంది. నిర్ణయాలు తీసుకోలేకపోవడం, ఉద్వేగాలలో చిక్కుకోవడం. అయితే ఉద్రేకంగా లేదా నిస్సత్తువగా ఉండటం, మనసుకు నచ్చింది చేయాలని ఉన్నా తీవ్రమైన విముఖత, శరీరం మీద కూడా అభిమానం లేకపోవడం, ఎవరితోనూ సన్నిహితంగా ఉండలేకపోవడం, జీవితం పట్ల విరక్తి%ౌ% ఇలాంటి లక్షణాలు ఉండే స్వభావమిది. చిన్నతనంలో నిర్లక్ష్యం, హింస, కష్టాలు ఎదుర్కొన్నవారిలో ఈ తీరు ఎక్కువగా కనిపిస్తుంది. నిజానికి ఇది ఓ సమస్య అని కూడా ఎవరూ గుర్తించకపోవడమే అసలైన సవాలు. దాన్ని గుర్తించి అధిగమించే ప్రయత్నం చేసినప్పుడు తప్పకుండా సత్ఫలితాలు ఇస్తుంది. తన సమస్యను దగ్గరి వారితో పంచుకోవడం, అనుబంధాలను పెంచుకునే ప్రయత్నం చేయడం, ఏకాగ్రత పెరిగే అలవాట్లు చేసుకోవడం, ప్రకృతి మధ్య గడపడం, తనలో ఉన్న వైరుధ్యాలను అవసరమైతే నోట్ చేసుకుని విశ్లేషించుకోవడం%ౌ% లాంటి సవాలక్ష సూచనల ద్వారా దీన్ని సరిదిద్దుకోవచ్చు. ఇవేవీ పనిచేయకుంటే థెరపిస్టుల దగ్గరకు వెళ్లినా చాలా ఉపయోగం ఉంటుంది.

## వాయిదా!

చాలామంది అద్భుతంగా పనిచేస్తారు. ప్రతిభతో మెప్పిస్తారు. కానీ, గడువు పెడితే మాత్రం గడగడలాడిపోతారు. ఈ పని చేసి తీరాలి, ఇది నిబంధన ప్రకారం సాగాలి అన్న మాటలు వినిపించగానే వాటిని వాయిదా వేయడం మొదలుపెడతారు. చూసేవాళ్లకు అది బద్ధకంగా కనిపిస్తుంది. నిజానికి వాయిదా వేయడం అనేది జ్వరంలాగా ఓ లక్షణం మాత్రమే. వ్యక్తిత్వంలో ఉన్న భయాలకు అది చిహ్నం. వాటిని గుర్తించనంత వరకూ వైఫల్యాలను కప్పిపుచ్చుకోక తప్పదు. ఫలితం అప్పటికప్పుడు కనిపించాలనే అసహనం (%ఱ్తీవంవత్ దీఱుం%), పెంపకంతోపాటు పెరిగిన ఆత్మన్యూనత, తేలికైన ఎంపికనే కోరుకునే తీరు (%జూశ్రీఱుంబతీవ జూతీఱఅషఱజూశ్రీవ%), కుంగుబాటు, విజయం సాధిస్తానో లేదో అనే ఒత్తిడి (%జూవతీటశీతీఱుఅషవ ఖఅఞఇఅవ్‌ఎ౯% లాంటి ఎన్నో కారణాలు ఇందుకు దారితీస్తాయి. వాయిదా వేయడానికి ఎప్పుడైతే కారణాలు వెతుక్కుంటున్నామో, వాయిదా వేస్తున్నామనే మాటను పడుతున్నామో%ౌ% అప్పుడే మనలో సమస్య ఉందని గుర్తించి తీరాలి. అనుకున్న పనిని వెంటనే చేసెయ్యడం, సమయ పాలన (టైం మేనేజ్‌మెంట్)కు సంబంధించిన %ఱూూజుజ% లాంటి చిట్కాలను పాటించడం, భయం మూలాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లాంటి చర్యలతో దీన్ని సరిదిద్దుకోవచ్చు.

## జీవితం మరీ అంత చిన్నది కాదు!

ఆయన ఒక్కసారి కూడా సెలవు పెట్టలేదు, తన పనేదో తనది, క్రమశిక్షణకు మారుపేరు. ఇలాంటి మాటలు పొగడ్తలుగా బాగుంటాయి. కానీ, సంస్థకు నష్టం వచ్చినప్పుడు? అందుకే జీవితం అంటే ఆఫీసు కుర్చీనో, ఉద్యోగమో మాత్రమే కాదు. ఓసారి తలెత్తి చుట్టూ ఏం జరుగుతున్నదో తెలుసుకునే ప్రయత్నం చేయాలి. ఆఫీసులో ఎలాంటి మార్పులు వస్తున్నాయి, మార్కెట్లో ఎలాంటి నైపుణ్యాలకు విలువ పెరుగుతున్నది అన్న విషయం మీద ఎరుక ఉండాలి. ఇంట్లో పిల్లలు ఏం చేస్తున్నారు, వాళ్ల భవిష్యత్ అవసరాలు ఎలా ఉండబోతున్నాయి అనే ఆలోచనా ఉండాలి. వర్క్ లైఫ్ బ్యాలెన్స్ అంటే ఇంట్లో మొబైల్ చూసుకుంటూనో, నిద్రపోతూనో కాదు%ౌ% కలిసి కాలం గడపడం అని గుర్తించాలి. ఒక్కమాటలో చెప్పాలంటే మంచి పెయింటింగ్%ౌ% ఏదో ఒక చుక్కతోనో గీతతోనో పూర్తయ్యేది కాదు. జీవితం ఓ అందమైన దృశ్యంలా ఉండాలంటే ఇల్లు, ఆఫీసు, చెట్లు, కొండలూ%ౌ% అన్నీ ఉండాల్సిందే!

## ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నాం!

అసలే కదలని మెదలని సెడెంటరీ లైఫ్ స్టైల్. దానికి తోడు పోషకాలు లేని ఆహారం. ఆపై ఉద్యోగంలో ఒత్తిడి. ఆరంకెల జీతాన్ని, కారు మోడళ్లనీ గమనించుకుంటే సరిపోదు. నడివయసుకు చేరుకోక ముందే అకస్మాత్తుగా మాయం అవుతున్న నేస్తాలు చేస్తున్న హెచ్చరిక ఇదే! అందుకే కెరీర్‌లో ఎదుగుతూనే ఆరోగ్యాన్ని సంరక్షించుకునేందుకు అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చేసిన %ూఱటవం ూఱఎజూశ్రీవ% 7 అనే సూచనను చాలామంది పాటిస్తున్నారు. వేలమంది ఆరోగ్యశైలిని వారిలోని కోట్లాది జన్యువులనూ పరిశీలించిన తర్వాత రూపొందించిన నివేదిక ఇది. ధూమపానం చేయకపోవడంబీ బరువును నియంత్రణలో ఉంచుకోవడంబీ కనీస వ్యాయామంబీ పౌష్టికాహారంబీ కొలెస్ట్రాల్, రక్తపోటు, మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవడం%ౌ% ఈ ఏడు సూత్రాల మీద పట్టు సాధిస్తే%ౌ% నిండైన జీవితం మన సొంతం అవుతుందనీ, పరిపూర్ణ ఆయుష్షు సాధ్యమవుతుందని గణాంకాలతో సహా నిరూపిస్తున్నదీ నివేదిక. ఇవే కాదు రిస్క్ తీసుకునేందుకు భయపడటం, దక్కినవాటి పట్ల కృతజ్ఞతగా లేకపోవడం, ఎవరి జీవితం వారిదే అనుకుంటూ ఇతరులకు సాయం చేసేందుకు వెనకాడటం%ౌ% లాంటి ఎన్నో విషయాలు చాలామందిని తమ ప్రతిభకు తగిన స్థాయిలో ఎదగనీయకుండా చేస్తున్నాయి. ఇలాంటి చిన్నచిన్న అడ్డంకులను దాటుకుంటే ప్రతీ జీవితమూ అద్భుతంగా మారిపోతుందనడంలో అనుమానం లేదు. కావాలంటే ఓసారి పాటించి చూడండి.

## లక్ష్యం ముఖ్యం

జాగ్రత్త ముఖ్యమే. లక్ష్యాన్ని నిర్ణయించుకునేటప్పుడూ, ప్రణాళికలు రూపొందించుకునేటప్పుడూ%ౌ% దారిలో ఉండే సమస్యలను దృష్టిలో ఉంచుకోవడమూ అవసరమే. అలాగని నిరంతరం అడ్డంకుల మీదే మనసును సారిస్తే%ౌ% తెలియకుండానే దాని వైపు ప్రవర్తిస్తాం. రోడ్డు మీద ప్రయాణించేవారికి ఇది అనుభవమే. దారి పక్కనే ఉన్న దిమ్మెను తప్పించాలి అని మనసులో నిశ్చయించుకుని%ౌ% నేరుగా వెళ్లి దాన్నే గుద్దుకుంటారు. అందుకే పైలట్లకు శిక్షణలో ఓ ముఖ్యమైన సూచన చేస్తూ ఉంటారు. %ఖీశీషబం శీఅ ష్ట్రవ జూష్ట్రా చీశీ శీఅ ష్ట్రవ శీఎఝఙశ్రీవం% అని. రన్‌వే మీదకు దిగేటప్పుడు, వేల అడుగుల ఎత్తున ఎగిరేటప్పుడు దారి మీద కాకుండా పక్కన ఉన్న ప్రమాదాల మీద దృష్టి పెడితే ఏకాగ్రతే కాదు, పట్టు కూడా తప్పుతుంది. అర్జునుడు పక్షి కన్నుకే గురిపెట్టిన కథ ఇందుకే చెప్పుకునేది!

## రాజకీయానికి బలయ్యేది మనమే!

ఓ కొత్త ఉద్యోగంలో చేరాం. మిగతావాళ్లకంటే భిన్నమని ఎలా నిరూపించుకోవాలి? జీతంలో, పదోన్నతిలో పై మెట్టుకు ఎలా చేరాలి? ఇంతవరకూ ప్రశ్నలు సబబుగానే ఉంటాయి. కానీ, అంతకు మించితేనే సమస్య. సృజన చూపిస్తే, శ్రమిస్తే%ౌ% మన సత్తా ఎలాగూ తెలుస్తుంది. ఒకరి మెప్పు కోసమో, మరొకరిని తక్కువ చూపించడానికో ప్రయత్నిస్తే మాత్రం దీర్ఘకాలంలో పతనం తప్పదు. సాటి ఉద్యోగి తప్పు చేయాలని ఎదురుచూస్తూ%ౌ% చేస్తే దాన్ని ప్రచారం చేస్తూ సంతోషించడం, గ్రూపులుగా విడిపోవడం, నైపుణ్యాన్ని ఇతరులతో పంచుకోకపోవడం, ఇతరుల గురించి చెడుగా మాటలు, పై అధికారిని పొగడ్తలతో ప్రసన్నం చేసుకోవడం%ౌ% లాంటివన్నీ ఆఫీసు రాజకీయాల కిందకే వస్తాయి. ఆఫీసులో ఇలాంటి వాతావరణం ఉంటే స్పష్టంగా తెలిసిపోతుంది. మనం కూడా అందులో భాగస్వాములు కావాలా వద్దా అనే జంజాటమూ మొదలవుతుంది. చాలామంది ఏదన్నా సంస్థలో కొన్నేళ్లకు మించి పనిచేయకపోవడానికి కారణం ఆఫీసు రాజకీయాలే! వాటిలో మునిగిపోయి, అవమాన భారంతో సంస్థ నుంచి బయటికి వచ్చి%ౌ% రాజకీయాలకు బలైపోయానని చెప్పుకోవడం బాధాకరమే. కానీ, వీటిని తప్పించుకోవడం తేలికే అన్నది కార్పొరేట్ పండితుల మాట. ఇందుకోసం చాలా సూచనలే వినిపిస్తాయి కానీ అందులో ముఖ్యమైన కొన్ని అంశాలు మాత్రం తప్పకుండా గుర్తుంచుకోవాలి. విలువల పట్ల కచ్చితంగా ఉండేవారిని ఆఫీసు రాజకీయాల్లోకి దింపేందుకు ఎవరూ బలవంతపెట్టరు. మీ గురించో ఇతరుల గురించో వినిపించే ప్రతికూలమైన మాటలకు స్పందించే ముందు కాస్త ప్రశాంతంగా ఆలోచించండి. ఆఫీసు నిబంధనలను, లక్ష్యాలను క్రమం తప్పకుండా పాటించినంత కాలం ఏ రాజకీయాలూ మన జోలికి రావు. ఆఫీసుకు సంబంధించి మీ నోటి నుంచి వచ్చే ప్రతి మాటా%ౌ% మరొక చోటికి చేరుతుందని గుర్తుపెట్టుకోండి. ఇతరులకు సాయం చేసేందుకు, అనుమానాలు తీర్చేందుకు సిద్ధంగా ఉండండి. అది మీ గౌరవాన్ని పెంచుతుంది. ఫలితాలు ఎప్పటికైనా బయటపడతాయి. మాటల కంటే ఎక్కువ శబ్దం చేస్తాయి. అందుకని మీ పనినే మాట్లాడనివ్వండి.

పనికి సంబంధించి ఏం చేశాం, అది ఏ దశలో ఉంది, ఎలాంటి ఫలితాలు వచ్చాయి లాంటి విషయాలన్నీ నోట్ చేసి ఉంచుకోండి. చిన్నచిన్న తప్పులే! ఆది నిష్టూరమే మేలు: సరే అని ఒప్పుకోవడం తేలిక%ౌ% ఆ తర్వాత తప్పుకోవడం అసాధ్యంగా మారిపోవచ్చు. పై అధికారి పెట్టే బాధ్యత కావచ్చు, కొలీగ్ అడిగే సాయం కావచ్చు, వచ్చిన పనిలో నాణ్యత కావచ్చు%ౌ% తలాడించే ముందు ఒక్క క్షణం ఓపిక పడితే, ఆ పని చేయడంలో సాధకబాధకాలను ముందే నివృత్తి చేసుకుంటే పని సజావుగా సాగిపోతుంది. లేకపోతే తిట్టుకుంటూ పని చేయడం అటుంచితే%ౌ% వాయిదాలు వేయడం, మాటామాటా పెరగడం లాంటి సమస్యలు ఎదురవుతాయి.

**వైఫల్యాల బరువు మనదే:** తీవ్రతను బట్టి ప్రతి వైఫల్యమూ ఎంతో కొంత ప్రభావం చూపిస్తుంది. ఆ విస్ఫోటనంలో అసహనం బయటపడటం సహజం. దాంతో ఒకరి మీద ఒకరు నిందలు వేసుకోవడమో, తప్పు నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడమో జరుగుతుంటుంది. గెలుపోటములలో ఒక భాగంగా వైఫల్యాన్ని అంగీకరించినప్పుడు, పరిస్థితులను అంచనా వేసేందుకు గొప్ప అవకాశంగా భావించినప్పుడు%ౌ% అసహనం ఉండదు.


**మనసా రిలాక్స్:** నిరూపించుకోవాలంటే కష్టపడి తీరాల్సిందే. శక్తియుక్తులను పూర్తిగా వినియోగించాల్సిందే! కానీ, అటు శరీరమూ, ఇటు మనసూ ఒత్తిడిలోకి జారకుండా, నీరసించి పోకుండా గమనించుకుంటూ ఉండాలి. పనికీ పనికీ మధ్యలో విశ్రాంతి తీసుకోవడం, పనిగంటల విషయంలో పరిమితి గమనించుకోవడం, కుటుంబంతో కాసేపు సమయం గడపడం, వ్యాయామానికీ తగినంత ప్రాధాన్యం ఇవ్వడం లాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

**సలహాలు వినండి:** పని అన్నాక రకరకాల సలహాలు వినిపిస్తాయి. వినడంలో తప్పు లేదు. వాటి గురించి కాసేపు విశ్లేషించడం వల్ల సమయం వృథా కాదు. మెదడుకి మూతపెట్టేసి, సలహా వినిపిస్తే చిరాకుపడిపోతే%ౌ% కొన్నిసార్లు విలువైన సూచనలు చెవి పక్క నుంచి జారిపోవచ్చు. సలహాలు వినేందుకు సానుకూలంగా లేకపోతే అనుభవజ్ఞులు దూరమైపోవచ్చు.


**సాయం కోసం సిగ్గు వద్దు:** అందరికీ ప్రతి విషయంలోనూ అన్నీ తెలియాలని లేదు. సకలశాస్త్ర పారంగతుడు ఈతలో ప్రావీణ్యుడు కాకపోవచ్చు. కానీ, చాలామంది ఇతరులను అడిగేందుకు సిగ్గుపడతారు. చులకన అవుతామని వాపోతారు. సాంకేతికంగానే కాదు%ౌ% ఏదన్నా కష్టం వచ్చినప్పుడు కూడా దాన్ని ఇతరులతో పంచుకునేందుకు మొహమాటపడతారు. సలహా అయినా, ఓదార్పు అయినా నోరు తెరిచి అడిగినప్పుడు అంతరాలు కరిగిపోతాయి. పరిష్కారానికి ఎంపికలు పెరుగుతాయి.

# మీ గోడ బంగారం కానూ





ఇల్లు బాగుందా అని ఎవరన్నా అడిగితే బాగాలేకేం బంగారంలా ఉంది అంటుంటాం. బాగున్నదేన్నైనా బంగారంతో పోల్చడం మనకు అలవాటు. మరి ఆ సింగారాన్ని స్వీట్‌హోమ్‌కి జోడీ చేస్తే మరింత సొబగుగా ఉంటుంది అనుకున్నారేమో డిజైనర్లు వాల్ పేపర్లను పసిడి వర్ణాల్లో తీర్చిదిద్దుతున్నారు. ఇంటీరియర్ ఏదైనా ఇట్టే సెట్ అయిపోతూ వావ్ అనిపించే లుక్ తేవడం ఈ వన్నెకే సాధ్యం మరి! ఎండదీ వెన్నెలదీ బంగారు వన్నే ఓ మసక వేళ. మబ్బులదీ, కెరటాలదీ కూడా ఒకానొక సంధ్యన పసిడి ప్రియరాగమే. గుండెల్లో గుడి కట్టిన వాళ్ల మనసుకంటే బంగారం మరోటి కనిపించదు చాలాసార్లు. అలాంటి వాళ్లతో కలిసుండే ముచ్చటైన పొదరింట్లో బంగారం రంగారుతుంటే ఎంత అందంగా ఉంటుంది. తొలిమలి సంధ్యలన్నీ మనవే అనిపిస్తాయి! కంటికీ మనసుకూ 'సిరి'సంగా ఉంటుంది కదా?! అందుకే ఇంటీరియర్‌లో ఇప్పుడు స్వర్ణవర్ణపు సందడి పెరిగింది. గోల్డెన్ యాక్సెంట్ వాల్ పేపర్లు ఇంటీరియర్‌లో నయా ట్రెండ్ అయ్యాయి.



### రిచ్ రిచ్

బంగారమే కాదు బంగారపు రంగు కూడా రిచ్ లుక్‌ని ఇస్తుంది. హొటల్, రెస్టారెంట్లలోనూ ఆంబియన్స్ రిచ్‌గా కనిపించిందంటే అక్కడ పసిడి ఛాయలున్నట్టే. ఇక, ఇంటి విషయంలోనూ ఈ సూత్రం వర్తిస్తుంది. మనం ఏదైనా గదికి రిచ్‌లుక్ తీసుకురావాలనుకుంటే ఆ గది ఇంటీరియర్ అక్కడి వస్తువుల్లో బంగారు రంగు జొప్పిస్తే సరి! వాల్‌పేపర్లు ఇందుకు సరైన ఎంపిక. గోల్డెన్ షేడ్‌లో మెరిసే రకరకాల ఆకులు, తీగలు, చెట్ల ఆకృతులు ఉన్న చోటికి కొత్త ఆకర్షణను తీసుకొస్తాయి. రస్టిక్‌లుక్ కోసం వాడే ఇటుకలు, రాళ్లలాంటి వాల్ పేపర్లనూ బంగారు వన్నెల్లో రూపొందిస్తున్నారు. చమ్కీలా మెరిసే గోల్డెన్ కలర్ వాల్ పేపర్లతో పాటు, సాదా పసిడి రంగు మీద చిన్నచిన్న డిజైన్లు వచ్చేవీ ఉంటున్నాయి. ఇవి కాక, పున్నమి నాటి పసిడి వెన్నెల కాంతులను ఆవిష్కరించేవీ ఈ రకంలో దొరుకుతున్నాయి. హాలు, బెడ్‌రూం, లివింగ్ రూం ఇలా మనకు నచ్చిన చోట వీటిని అతికించుకోవచ్చు. పసిడి వన్నెలు చిమ్మే వీటిని చూసిన ఎవరైనా మీ గోడ బంగారం కానూ అనాల్సిందే ఇక!

# పౌరుల గోప్యతకు ముప్పు!

## కొత్త సైబర్ సెక్యూరిటీ నిబంధనలపై అభ్యంతరాలు

## యూజర్ల డాటాపై ప్రభుత్వానికి అధికారాలు

## రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకం: న్యాయ నిపుణులు




కేంద్ర ప్రభుత్వ టెలికమ్యూనికేషన్ల విభాగం(డీఓటీ) తీసుకురానున్న నూతన సైబర్ భద్రత నిబంధనల పట్ల అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నిబంధనలు వినియోగదారుల డాటాపై ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో అధికారాలు కల్పిస్తున్నాయని, వ్యక్తిగత గోప్యతకు ఇది భంగకరమని, రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకమని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సైబర్ భద్రతను పటిష్ఠం చేసేందుకు రూపొందించిన సైబర్ సెక్యూరిటీ రూల్స్ ముసాయిదాను ఆగస్టు 28న డీఓటీ ప్రకటించింది. 30 రోజుల గడువు ఇచ్చి అభిప్రాయాలు సేకరించింది. టెలికం సంస్థలు, న్యాయ నిపుణులు ఈ నిబంధనలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది. సైబర్ భద్రత కోసం ప్రభుత్వం టెలికం సంస్థల నుంచి వినియోగదారుల సమాచారాన్ని సేకరించేలా కొత్త నిబంధనలు అధికారం కల్పిస్తున్నాయి. ఇప్పుడు జాతీయ భద్రతకు సంబంధించిన విషయాల్లో మాత్రమే ఇలా డాటాను పొందేందుకు ప్రభుత్వానికి చట్టాలు వీలు కల్పిస్తున్నాయని ఇండస్‌లా సంస్థ భాగస్వామి శ్రేయ సూరి చెప్పారు. కొత్త నిబంధనలు మాత్రం వ్యక్తిగత డాటాను పూర్తిస్థాయిలో పొందే అధికారం ప్రభుత్వానికి కల్పిస్తున్నాయని, ఇది డిజిటల్ పర్సనల్ డాటా ప్రొటెక్షన్ యాక్ట్(డీపీడీపీ చట్టం)తో పాటు రాజ్యాంగ సూత్రాలకు వ్యతిరేకమని ఆమె అభిప్రాయపడ్డారు.

# స్పోర్ట్స్

# సినిమా చిత్రం

## నితీశ్ కుమార్ రెడ్డికి కెప్టెన్?గా ప్రమోషన్ - ఇక మనోడు తగ్గేదేలే!?



ఇంగ్లాండ్ పర్యటనలో టీమ్ఇండియా స్టార్ ఆల్ రౌండర్ నితీశ్? కుమార్ రెడ్డి ఆకట్టుకుంటున్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో బ్యాటింగ్‌లో నితీశ్? రెడ్డి నుంచి ఆశించిన స్థాయిలో ఇన్నింగ్స్? రాకపోయినా, బౌలింగ్‌లో మాత్రం అదరగొడుతున్నాడు. జట్టుకు అవసరమైనప్పుడు వికెట్ పడగొట్టి బ్రేక్ ఇస్తున్నాడు. ఈ క్రమంలో మాంచెస్టర్ టెస్టులోనూ నితీశ్ జట్టులో ఉండడం ఖాయంగా కనిపిస్తుంది. ఇదిలా ఉండగా, నితీశ్?కు మరో అద్భుతమైన అవకాశం వచ్చింది. అతడు తాజాగా కెప్టెన్?గా ఎంపికయ్యాడు. ఇక నితీశ్ కూడా కెప్టెన్?గా జట్టును ముందుకు నడిపించనున్నాడు. మరి నితీశ్ కెప్టెన్?గా ఎలా ఎంపికయ్యాడు. ఏ జట్టుకు సారథ్యం వహించనున్నాడు? మీకు తెలుసా? నితీశ్? నాయకత్వం వహించేది ఎక్కడో కాదు, ఆంధ్ర ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్?లోనే. రీసెంట్?గా అతడిని భీమవరం బుల్స్ జట్టు కొనుగోలు చేసింది. అంతేకాకుండా తననే జట్టుకు సారథిగా నియమించింది. ఇకపై ఆంధ్ర ప్రీమియర్ లీగ్?లో భీమవరం కెప్టెన్?గా? నితీశ్ రెడ్డి మనకు కనిపించనున్నాడు.

అరుదైన ఘనత

ఈ నేపథ్యంలోనే అతడు ఓ అరుదైన ఘనత సాధించాడు. ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనున్న రెండో అతిపిన్న వయస్కుడిగా నిలవనున్నాడు. ప్రస్తుతం నితీశ్ వయసు 22 సంవత్సరాలు. నితీశ్ కంటే ముందు షేక్ రషీద్ ఈ లీగ్‌లో అతి పిన్న వయస్కుడైన కెప్టెన్?గా కొనసాగుతున్నాడు. అతడు 19 సంవత్సరాల వయసులో ఆంధ్ర లీగ్?లో కెప్టెన్ అయ్యాడు.

పోటీలో ఎన్ని జట్లు?

అయితే ఆంధ్ర ప్రీమియర్ లీగ్‌లో మొత్తం 7 జట్లు పాల్గొంటున్నాయి. ఇందులో భీమవరం బుల్స్, అమరావతి రాయల్స్, రాయల్స్ ఆఫ్ రాయలసీమ, కాకినాడ కింగ్స్, తుంగభద్ర వారియర్స్, వైజాగ్ లయన్స్, విజయవాడ సన్‌షైనర్స్ ఉన్నాయి.

**టోర్నీ ఎప్పుడు ప్రారంభం?**

ఈ టోర్నమెంట్ ఆగస్టు 8, 2025న ప్రారంభమవుతుంది. ఈ మొత్తం టోర్నమెంట్ దాదాపు 2 వారాల పాటు కొనసాగుతుంది. ఆగస్టు 24న జరగనున్న ఫైనల్?తో 2025న ఎడిషన్ ఆంధ్ర ప్రీమియర్ లీగ్ ముగుస్తుంది.

### ఎన్ని మ్యాచ్‌లు?

ఈ టోర్నమెంట్‌లో మొత్తం 19 మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లన్నీ విశాఖపట్నంలోని వై.ఎస్. రాజశేఖర రెడ్డి క్రికెట్ గ్రౌండ్‌లో జరుగుతాయి. ఇది 2022లో ప్రారంభమైంది. ఇప్పటివరకు మూడు విజయవంతమైన ఎడిషన్‌లను పూర్తి చేసింది. ఈ మూడు ఎడిషన్‌లలో, కోస్టల్ రైడర్స్, రాయలసీమ కింగ్స్, వైజాగ్ వారియర్స్ టైటిల్‌ను గెలుచుకున్నాయి.

ఆంధ్ర ప్రీమియర్ లీగ్ కెప్టెన్లు!

నితీశ్ రెడ్డి, హనుమ విహారి, కె.ఎస్. భరత్, షేక్ రషీద్, రికీ భూయ్, అశ్విన్ హెబ్బర్ ఈ సీజన్‌లో ఆయా జట్లకు కెప్టెన్?గా నాయకత్వం వహిస్తారు.

## రిషభ్ పంత్? ముంగిట వరల్డ్ రికార్డ్- బ్రేక్ చేస్తే చరిత్రే!

భారత్ ఇంగ్లాండ్ నాలుగో టెస్టు- చరిత్ర సృష్టించే దిశగా రిషబ్ పంత్- 148 ఏళ్ల రికార్డ్?పై గురి!

2025 : ఇంగ్లాండ్‌తో నాలుగో టెస్టుకు టీమ్ఇండియా సిద్ధమవుతోంది. జూలై 23న ఓల్డ్ ట్రాఫోర్డ్ వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది. ఈ సిరీస్?లో 2-1తో వెనకబడ్డ భారత్ నాలుగో మ్యాచ్?లో నెగ్గి సిరీస్?ను సమం చేయాలని భావిస్తోంది. ప్రస్తుత సిరీస్?లో టీమ్ఇండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటికే రెండు సెంచరీలు సహా 425 పరుగులు చేశాడు. ఈ క్రమంలో నాలుగో టెస్టులో పంత్?ను పలు రికార్డులు ఊరిస్తున్నాయి. మరి అవేంటంటే?









ప్రస్తుతం నాలుగో ఎడిషన్ వరల్డ్?టెస్టు ఛాంపియన్?షిప్ టోర్నమెంట్ నడుస్తోంది. ఇందులో టీమ్ఇండియా సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ రికార్డును పంత్? బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. మొత్తం డబ్ల్యూటీసీ హిస్టరీలో అత్యధిక పరుగులు బాదిన బ్యాటర్?గా రోహిత్ శర్మ టాప్?లో కొనసాగుతున్నాడు. రోహిత్ 69 ఇన్నింగ్స్?లో 2716 పరుగులు చేశాడు. ఈ లిస్ట్?లో రిషభ్? 2677 (66 ఇన్నింగ్స్??) పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. అయితే పంత్ మరో 40 పరుగులు బాదితే డబ్ల్యూటీసీలో అత్యధిక పరుగులు బాదిన టీమ్ఇండియా బ్యాటర్?గా టాప్?లోకి దూసుకెళ్తాడు. ప్రస్తుతం పంత్ ఉన్న ఫామ్?లో 40 పరుగులు బాదడం పెద్ద విషయమేమీ కాదు. నాలుగో టెస్టులోనే ఈ ఘతన సాధించే ఛాన్స్ ఉంది.

### అత్యధిక పరుగులు బాదిన టీమ్ఇండియా బ్యాటర్లు

రోహిత్ శర్మ - 2716 పరుగులు- 69 ఇన్నింగ్స్?

రిషభ్ పంత్ - 2677 పరుగులుః 66 ఇన్నింగ్స్?

విరాట్ కోహ్లీ- 2617 పరుగులు- 79 ఇన్నింగ్స్?

శుభ్?మన్ గిల్- 2500 పరుగులు- 65 ఇన్నింగ్స్?

రవీంద్ర జడేజా - 2212 పరుగులు - 64 ఇన్నింగ్స్?

### 61ఏళ్ల రికార్డ్?పై కన్ను!

మాంచెస్టర్ టెస్టులో పంత్ ముంగిట 61ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన భారత వికెట్ కీపర్ బ్యాటర్?గా రికార్డ్ కొట్టే అవకాశం ఉంది. 1964లో భారత్- ఇంగ్లాండ్ టెస్టు సిరీస్?లో టీమ్ఇండియా బ్యాటర్ బుద్ది కుందరాన్ 10 ఇన్నింగ్స్?లో 525 పరుగులు చేశాడు. అప్పట్నుంచి ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన భారత కీపర్?గా కుందరాన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే టెస్టు సిరీస్?లో 500ం రన్స్ చేసిన ఏకైక భారత వికెట్ కీపర్?గానూ కుందరాన్ ఉన్నాడు. ఇక పంత్ ఈ సిరీస్?లో ఇప్పటికే 6 ఇన్నింగ్?ల్లో 7.80 యావరేజ్?తో 425 పరుగులు చేశాడు. మిగిలిన రెండు టెస్టుల్లో ఇంకో 101 రన్స్ నమోదు చేస్తే పంత్ 61ఏళ్ల రికార్డ్?ను బ్రేక్ చేసినట్లవుతుంది. టెస్టు సిరీస్?లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన వికెట్ కీపర్ బ్యాటర్?గా రికార్డ్ సృష్టిస్తాడు.

### వరల్డ్ రికార్డ్ కూడా!

అంతేకాకుండా ఓ టెస్టు సిరీస్?లో వికెట్ కీపర్ బ్యాటర్ బాదిన అత్యధిక పరుగులు 606. సౌతాఫ్రికా- ఆస్ట్రేలియా 1966-67 టెస్టు సిరీస్?లో సఫారీ వికెట్ కీపర్? డెనిస్ లిండ్సే 5 మ్యాచ్?ల్లో 606 రన్స్ చేశాడు. అప్పట్నుంచి ఓ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగు బాదిన బ్యాటర్?గా వరల్డ్ రికార్డ్ డెనిస్ పేరిటే ఉంది. ఈ సిరీస్?లో పంత్ మరో 182 రన్స్ చేస్తే, ఈ ప్రపంచ రికార్డ్ సైతం తన పేరిట లిఖించుకోగలడు.

చరిత్రలో ముగ్గురే!

కాగా, ఓ టెస్టు ఫార్మాట్ చరిత్రలో ముగ్గురంటే ముగ్గురు వికెట్ కీపర్లు ఓ సిరీస్?లో 500ం రన్స్ పరుగులు సాధించారు. డెనిస్ లిండ్సే (సౌతాఫ్రికా), ఆండీ ఫ్లవర్ (జింబాబ్వే), కుందరాన్ (భారత్) మాత్రమే ఈ ఘనత సాధించారు. ప్రస్తుత సిరీస్?లో ఇరుజట్ల వికెట్ కీపర్లు పంత్ (425 రన్స్), జెమీ స్మిత్ (415 పరుగులు)కు అరుదైన ఘతన సాధించే అవకాశం ఉంది.

## అమ్మమ్మని వైరల్ వయ్యారిని చేసేలా!



తాజాగా ఈ పాటకు సంబంధించిన డిస్కషన్ శ్రీలీల ఇంట్లో జరిగింది. శ్రీలీల కింద కుర్చుని అమ్మమ్మ నిన్ను అంతా వైరల్ వయ్యారి? : తెలుగు హీరోయిన్ శ్రీలీల ప్రయివేట్ వీడియోలు నెట్టింట ఏ రేంజ్ లో వైరల్ అవుతాయో చెప్పాల్సిన పనిలేదు. అమ్మతో ...అమ్మమ్మతో కలిసి చేసిన వీడియోలకు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇవన్నీ నేచురల్ వీడియోస్. చిత్రంలో వైరల్ వయ్యారి పాట ఏ రేంజ్ లో హిట్ అయిందో తెలిసిందే. శ్రీలీలుకిరిటీ డాన్సులకు నెటి జనులు ఫిదా అయ్యారు. ఈపాటలో ఇద్దరు పోటీపో టీగా డాన్సులతో అలరించారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతుంది. వీరమల్లు టికెట్ ధరలు.. ఏపీ - తెలంగాణలో ఎంత? తాజాగా ఈ పాటకు సంబంధించిన డిస్కషన్ శ్రీలీల ఇంట్లో జరిగింది. శ్రీలీల కింద కుర్చుని అమ్మమ్మ నిన్ను అంతా వైరల్ వయ్యారి? అంటున్నారని అంటే? అమ్మమ్మ తెగ మురిసిపోయింది. నన్ను ఎందుకు అంటారు..నిన్నే అంటారంటూ మనవరాలిపై అమ్మమ్మ గుసాయిస్తుంటే? శ్రీలీల పగలబడి నవ్వుతుంది. శ్రీలీల మళ్లీ మళ్లీ అదే మాట అంటుంటే? నన్నెందుకు అంటారు...నేను ఎవడికి తెలుసు..నువ్వే అందరి కీ తెలుసు. కాబట్టే నిన్నే అంటరంటూ మనవరాలితో నవ్వుల తగాదాకు దిగారు. - హీరోయిన్ మంచి మనసు.. ఆ ఇద్దరికీ సొంత ఇల్లు అమ్మమ్మతో ఇలాంటి పన్నీ వీడియోలు శ్రీలీలకు కొత్తేం కాదు. ఏదో విషయంలో అమ్మమ్మని ఆట పట్టించే ప్రయత్నం చేస్తుంటుంది. అమ్మమ్మ యాస ..శ్రీలీల చలాకీ తనంతో ఆ వీడియోలు నెట్టింట వైరల్ గా మా మారింది. ఈ రకంగానూ శ్రీలీలకు మంచి ప్రచారం దక్కుతోంది. సినిమాలతో సంబంధం లేకుండా సోషల్ మీడియాలో ప్రత్యేకమైన ప్యాన్ బేస్ ని క్రియేట్ చేసుకుందీ వయ్యారి. యువతలో మంచి ఫాలో యింగ్ ఉంది. ఆ క్రేజ్ తోనే సినిమా ఛాన్సులు అందుకుంటుంది. %ూశ్రీంశీ =ఝుం% - బింబిసార-2.. వశిష్ట చేయకపోవడానికి కారణమిదే.. ప్రస్తుతం టాలీవుడ్ కంటే? బాలీవుడ్ పై దృష్టి పెట్టి పని చేస్తోంది. ఇప్పటికే కొన్ని సినిమాలు కూడా కమిట్ అయిన సంగతి తెలిసిందే. అలాగని టాలీవుడ్ కి పూర్తిగా దూరం కాలేదు. పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తోన్న ఉస్తాద్ భగత్ సింగ్%-% లో నటిస్తోంది. ప్రస్తుతానికి తెలుగులో కమిట్ అయింది ఈసినిమా ఒక్కటే. ఇటీవలే ఓ రెండు చిత్రాలు వదలుకున్నట్లు వార్తలొచ్చాయి. శ్రీలీల నటించిన తాజా చిత్రం %-%జూనియర్ %-%రిలీజ్ అయిన సంగతి తెలిసిందే.

## రామాయణలో సీత పాత్రకి సాయి పల్లవినే



భారతీయ పురాణేతిహాసం రామాయణం దశాబ్దాలుగా ఇటు వెండితెరపై, అటు బుల్లితెరపై ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉంది. ఇప్పటికే తెలుగుతో పాటు వివిధ భారతీయ భాషల్లో రామాయణగాథ పలుమార్లు దృశ్యమానం అయిన విషయం తెలిసిందే. తాజాగా నితేశ్ తివారీ దర్శకత్వంలో రామాయణం 'రామాయణ' పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్నారు. రావణాసురుడిగా కన్నడ అగ్ర నటుడు యష్ కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే తొలిభాగానికి సంబంధించిన యాభై శాతం చిత్రీకరణ పూర్తయింది. 2026 దీపావళి కానుకగా తొలి పార్ట్ విడుదల చేయనున్నారు. ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పటికే అన్ని వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలోని పాత్రల ఎంపిక, టెక్నికల్ టీమ్, విజన్ అన్ని కలిపి గ్రాండ్ లెవల్లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన చిన్న గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇటీవల చిత్ర యూనిట్ కీలక విషయాలు వెల్లడించింది. ఇందులో ముఖ్యంగా రణ్‌బీర్ కపూర్ మరియు సాయిపల్లవి ఎంపికపై ఆసక్తికర విషయాలు తెలియజేశారు. రణ్‌బీర్‌ను రాముడిగా తీసుకోవడం వెనుక కారణం ఆయనలో ఉన్న అద్భుత నటనా నైపుణ్యం, సహజమైన ప్రశాంతత, ఆత్మవిశ్వాసం. రాముడి పాత్రక ఆయన సరిపోయాడని మేకర్స్ తెలిపారు. సాయిపల్లవిని సీతాదేవిగా ఎంపిక చేయడం వెనుక కారణం ఏంటంటే ఆమె గ్లామర్ పాత్రలకి దూరంగా ఉండటం, అందం కోసం ఎలాంటి సర్జరీలు చేయించుకోకపోవడం వంటి కారణాలే ప్రధానమని చెప్పారు. కృత్రిమ అందంకన్నా సహజత్వమే పెద్దదని, ఆమె రూపం ఆ పాత్రను నమ్మదగినదిగా చేస్తుందని పేర్కొన్నారు. రెండు పార్ట్‌లుగా రూపొందుతున్న రామాయణ మొదటి భాగం 2026లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రెండో భాగం 2027 దీపావళికి విడుదల కానుంది అని ఇప్పటికే నిర్మాతలు ప్రకటించారు. 'రామాయణ' కోసం దేశం మొత్తం ఎదురు చూస్తోంది. పాత్రల ఎంపిక, కథా నిర్మాణం, టెక్నికల్ డిపార్ట్‌మెంట్ పై భారీ నమ్మకం నెలకొంది. పౌరాణిక ఇతిహాసాన్ని అత్యాధునిక టెక్నాలజీతో తెరపైకి తీసుకురాబోతున్నారు మేకర్స్.

## పవన్ కళ్యాణ్ గొప్ప సాహిత్య పండితుడిగా!



ఈ నేపథ్యంలో తాజాగా పవన్ కళ్యాణ్ అతి దగ్గరగా చూసిన నటి నిధి అగర్వాల్ ఆయన గురించి మరిన్ని విషయాలు పంచుకుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుస్తక పఠనం గురించి చెప్పాల్సిన పనిలేదు. పుస్తకాలంటే పిచ్చి . వాటి ద్వారా జ్ఞానం సంపాదించడం అంటే అపారమైన ఆసక్తి. ఇప్పటికే రెండు లక్షల పుస్తకాలు చదవడం పూర్తి చేసారు. ఖాళీ సమయం దొరికితే పుస్తకాలకే సమయం కేటాయిస్తుంటారు. చదవాల్సిన వయసులో సరిగ్గా చదువు కోలేకపోయినా? ఇప్పుడు మాత్రం చదవడంపై ఎంతో ఆసక్తిగా ఉన్నట్లు చాలా సందర్భాల్లో రివీల్ చేసారు. బయట దేశాలకు వెళ్తోన్న సమయంలో కూడా పవన్ చేతుల్లో పుస్తకాలు కనిపిస్తుంటాయి. అమ్మమ్మని వైరల్ వయ్యారిని చేసేలా! ఫ్లైట్ జర్నీలోనూ పుస్తక పఠనంలోనే ఉంటారు. ఈ నేపథ్యంలో తాజాగా పవన్ కళ్యాణ్ అతి దగ్గరగా చూసిన నటి నిధి అగర్వాల్ ఆయన గురించి మరిన్ని విషయాలు పంచుకుంది. అవేంటో ఆమె మాటల్లోనే... పవన్ కళ్యాణ్ గారిని చూసి ఎన్నో విషయాలు నేర్చుకున్నా. ఆయన సాహిత్యాభిరుచి నాకోంతో స్ఫూర్తిని నింపింది. ఎప్పుడు చూసినా తెలుగు పుస్తకాలతోనే కనిపించేవారు. సాహిత్యంపై ఆయనకున్న పరిజ్ఞానం అంతా ఇంతా కాదు. షాట్ గ్యాప్ లో పుస్తకంతో కనిపించేవారు. షాట్ అయిన వెంటనే వెళ్లి కూర్చుని చదువుకునేవారు. %ూశ్రీంశీ =ఝుం% - వీరమల్లు టికెట్ ధరలు.. ఏపీ - తెలంగాణలో ఎంత? ఆయన్ని చూసి నాకు కూడా పుస్తకాలపై ఆసక్తి పెరిగింది. ఆయనతో కలిసి నటించడం అదృష్టంగా భావి స్తున్నా. కోట్లాది మంది అభిమానించే పెద్ద స్టార్. ఆయన తో సినిమా అంటే వంద సినిమాలతో సినిమా. కానీ ఆయన ఎంతో సింపుల్ గా ఉంటారు. నిరాడంబర జీవితాన్ని గడుపుతారని ఆయన సెట్స్ లో ఉన్న ప్పుడే అర్థమైంది%-% అన్నారు. పవన్ కళ్యాణ్ హీరోగా %-%హరిహరవీరమల్లు%-% చిత్రం తెరకెక్కిన సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ గా నిధి అగర్వాల్ నటించింది. అన్ని పనులు పూర్తి చేసుకుని ఈనెల 24న చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తుంది. ఈ సందర్భంగా సినిమాకు సంబంధించిన ప్రచారం పనులు మొదలయ్యా యి. ఈ నేపథ్యంలోనే నిధి అగర్వాల్ ఆన్ సెట్స్ అనుభవాలను పంచుకునే క్రమంలో పవన్ గురించిన వ్యక్తిగత విషయాలు ఇలా షేర్ చేసుకుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఏపీ ఉప ముఖ్యమంత్రిగా కూడా బాధ్య తలు చూసుకుంటోన్న సంగతి తెలిసిందే.

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com